వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శనివారం 29, మార్చి 2025 | 16 పేజీలు



## నాలా చట్టానికి... రెవిన్యూ శాఖ తూట్లు...




2లో..

# లక్నవరం నీరు...
# వృధాగా దయ్యాలవాగు పాలు...



**గోవిందరావుపేట ప్రభాత వార్త:** ఇరిగేషన్ శాఖ అధికారులు నిర్లక్ష్యపు వైఖరి లక్నవరం ఆయకట్టు చెరువు కింద సాగు రైతుల పాలిట శాపంగా మారనుంది. అనధికారికంగా ఎక్కువ మొత్తంలో వరి సాగు చేపట్టడంతో పంట చివరి దశకు నీరందే పరిస్థితి లేకుండా ఉంది. వరి నాట్ల సమయంలో అధికారులు ఇష్టారాజ్యంగా నీరు విడుదల చేయడంతో, అధికారికంగా అనధికారికంగా రైతులు నట్లు వేశారు.

ఈనెలగత పదవ తేదీన లక్నవరం చెరువులో 24 ఫీట్ల ఉన్న నీరు ఉంది. నేటికీ 18 ఫీట్లతో పంటలు పండే పరిస్థితి కనబడలేదు. అదేవిధంగా పసర దయ్యాలవాగు బ్రిడ్జి సమీపంలో వాగు అటు ఇటు పోసుకుంటూ వెళ్తుంది. వరి పొలాలు నాటు వేసి 50 రోజులవుతుంది. పంటలు పండాలంటే ఇంకా 40 రోజుల నీరు కావాలి. చెరువులో ఎప్పటికీ 13 ఫీట్ల నీరు చెరువులు ఉంటుంది. ఐదు పిట్ల నీరుతో పంటలు పంట అయినది ప్రశ్నార్థకం.అనాధికారికంగా నాట్లు పెట్టిన వారిపై చర్యలు తీసుకోకుండా గత సంవత్సరం లక్నవరం చెరువు తూములు మరమ్మతులు చేపట్టడంతో, చెరువులో నీళ్ల ఉండి కూడా సకాలంలో వరి పంటకు నీళ్లు విడుదల చేయకపోవడంతో దాదాపు 2000 ఎకరాలు ఎండిపోయినవి.అదేవిధంగా 2024 సంవత్సరం జూన్ మాసం 26వ తేదీ మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీటీసీలు రైతుల పొలాలు ఎండిపోవడం చూసి,సర్వసభ్య సమావేశంలో ఇరిగేషన్ డిఇని నిలదీశారు.ఆ సమయంలో ఇంకో పది రోజులు అయితే వర్షాకాలం సీజన్ మొదలవుతుంది.

2 లో..

- యాసంగి పంటలు పండేనా.. అని అయోమయంలో రైతులు..
- ఈనెల 10వ తేదీన చెరువులో 24 అడుగులు ఉన్న నీరు...
- నేటికి లక్నవరం చెరువు నీరు 18 అడుగులే...?
- వరి పంటలకు ఇంకా 40 రోజులు నీళ్లు కావాలి...
- అధికారికంగా నరసింహుల కాలువ కింద 3050 ఎకరాల వరి సాగు...
- అధికారికంగా శ్రీరాంపతి కాలువ 1100 వందల ఎకరాల వరి సాగు...
- అనధికారికంగా నరసింహుల కాలువ కింద 2000 సాగు...
- శ్రీరాంపతి కాలువ నీరు రంగాపూర్ కాలువలో పడడంతో 2000 ఎకరాల నాటు పెట్టారు...
- లక్నవరం చెరువుకి ఐబి అధికారులు ఉన్నారా... లేరా... చర్యలు ఎక్కడ.

## జాతీయ గిరిజన కమిషన్ నుండి
# కలెక్టర్, ఎస్పికి నోటీసులు

**మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:** గిరిజన జాతీయ కమిషన్ నుండి మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్‌లకు నోటీసులు జారీచేశారు. వివరాల్లోకి వెళితె.. మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం సీతంపేట గ్రామానికి చెందిన ఆదివాసి యువకుడు గుమ్మడి మహేష్ గత ఐదు నెలల క్రితం ఇంట్లో ఒంటరిగా నిద్రిస్తున్న క్రమంలో ప్రక్కనే ఉన్న గంధసిరి మంజుల, ఆమె భర్త గంధసిరి కృష్ణ, మరికొందరు కలసి అతన్ని అతి కిరాతకంగా చంపారు.


राष्ट्रीय अनुसूचित जनजाति आयोग
National Commission for Scheduled Tribes

2లో..



## వరంగల్ అభివృద్ధిపై
# పొంగులేటి కీలక సమీక్ష..




2 లో..

**హన్మకొండ బ్యూరో, మార్చి28. ప్రభాత వార్త :** పైలట్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని , బేస్‌మెంట్ పూర్తయిన ఇండ్లకు తక్షణం చెల్లింపులు జరపాలని రెవెన్యూ శాఖ, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో వరంగల్ స్మార్ట్ సిటీ పనులు , వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, తాగునీరు, ఇందిరమ్మ ఇండ్లు తదితర అంశాలపై పంచాయితీ రాజ్ శాఖ మంత్రి సీతక్క, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డిలతో కలిసి ఉమ్మడి వరంగల్ జిల్లా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఈ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతా అంశమని, దీనిని దృష్టిలో పెట్టుకొని కలెక్టర్లు పనిచేయాలన్నారు.

# లక్నవరం నీరు... వృధాగా దయ్యాలవాగు పాలు...



మొదటిపేజీ తరువాయి

వర్షాకాలం సీజన్ నాటికైనా, తూముల మరమ్మతులు అయితాయని డిఇ హామీ ఇచ్చారు. 2024వ సంవత్సరం వర్షాకాలం రైతులకు దిగబడి రాక, ఎకరానికి 15 నుంచి 20 బస్తాల వరకు పంట పండింది. ఆ సంవత్సరం సాగుచేసిన పంట పెట్టుబడి చేతికందక, చేసిన అప్పు తీరక నానా ఇబ్బందులు పడుతూ ఉంటే, ఈసారైనా యాసంగి పంట పండించాలని రైతు అనుకున్నాడు. లక్నవరం చెరువు నీళ్ల చూసేసరికి, తీసుకుపోవడం వలన అధికారికంగా యాసంగి వరి పంటలకు నీరు అందే పరిస్థితి కనబడుటలేదు.

**చల్వాయి, నరసింహ కాల్వలకి చెందిన రైతులు.**

కొంపెల్లి. కృష్ణారెడ్డి, చిలకబత్తిని. మోక్ష అనే రైతులు మాట్లాడుతూ రాళ్ల మడుగు నుంచి బైబిరికేషన్ వరకు పంట కాలువలో విద్యుత్ మోటార్లు పెట్టి అనాధికారికంగా 2000 ఎకరాలు నాటు పెట్టారని అన్నారు. అధికారికంగా కాస్తులో ఉన్న పొలాలకు నీరు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

**శ్రీరాంపతి కాలువ కింద వరి సాగుచేసిన రైతులు...**

శ్రీరాంపతి కాలువ కింద మల్లబైన. రఘు అనే రైతు రెండెకరాల వ్యవసాయం చేశారు. యాసంగి నాటు పెట్టిన నాటి నుంచి నేటి వరకు నీరు సరిగా అందక 30 గుంటల వరి నాటు ఎండిపోవడం జరిగింది. వానాకాలం కూడా సరిగా పంట పండలేదని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. 1100 ఎకరాలు అధికారికంగా నీరు పారాలి, అనధికారికంగా 2000ఎకరాలు నాట్లు వేయడంతో, అధికారికంగా నాట్లు పెట్టిన



పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

**ఇరిగేషన్ డిఈ ని చరణవాణిలో వివరణ కోరగా సద్ది మడుగు గేజ్ చేశాం. వంద రోజులు నీరు రైతులకి అందిస్తాం.**

అనధికారికంగా వరి నాట్లు పెట్టిన వారిపై తగు చర్యలు తీసుకుంటున్నామని, వారి నుండి మోటార్లను స్వాధీనం చేసుకుంటున్నామని, లక్నవరం చెరువు నుంచి సద్దిమడుగు గేజీ చేశామని, లో చెరువులో 18 ఫీట్ల నీరు ఉందని, ఇంకా వందరోజుల వరకు రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నీరు అందిస్తున్నామని ఆయన అన్నారు.

# జాతీయ గిరిజన కమిషన్ నుండి కలెక్టర్, ఎస్పికి నోటీసులు

ఇప్పటి వరకు గంధసిరి కృష్ణ, మంజులను మాత్రమే అరెస్ట్ చేసి మిగిలిన వారిని అరెస్ట్ చేయకపోవడంతో మహబూబాబాద్ జిల్లా కలెక్టర్, ఎస్పిలు ఏప్రిల్ 8న ఢిల్లీలోని నేషనల్ ట్రైబల్ కమిషన్‌కు హాజరుకావాలని జాతీయ గిరిజన కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్‌నాయక్ నుండి నోటీసులు జారీ చేశారు.

# నాలా చట్టానికి... రెవిన్యూ శాఖ తూట్లు...

## ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా జరుగుతున్న ప్లాట్ల క్రయ విక్రయాలు...

## రెవిన్యూ శాఖలో కాసుల బేరం...?

## మట్టి దందా అక్రమార్కులతో అంటకాగుతున్న రెవిన్యూ శాఖ...?

## ముడుపుల మూట ముట్టిందనే ఆరోపణలు...?

## మట్టి దందాని ఎందుకు అరికట్టడం లేదని ప్రశ్నిస్తున్న ప్రజలు...

## అధికారుల దగ్గర ప్రజల ప్రశ్నకు జవాబు ఉందా...?

## ఈ దందాపై రెవిన్యూ శాఖ మోనం..?

**ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త,**

ఏటూరు నాగారం మండలం రెవిన్యూ కార్యాలయంలో కాసుల బేరాలు జోరుగా నడుస్తున్నాయనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. స్థానికంగా మట్టి, ఇసుక, గ్రావెల్ దందాని కట్టడి చేయాల్సిన రెవిన్యూ శాఖ అధికార యంత్రాంగం కాసులకి కక్కుర్తి పడి మైనింగ్ మాఫియాకు మోకరిల్లిందని మండలం మొత్తం కోడై కూస్తోంది. ఏజెన్సీ చట్టాలను, 1/70 చట్టాలను అపహాస్యం చేస్తూ రెవిన్యూ శాఖ అధికారులు ముడుపుల మూటలకు అమ్ముడుపోయారని ప్రజలు బహిరంగంగానే రెవిన్యూ శాఖ అధికారుల తీరును విమర్శిస్తున్నారు. దినదినాభివృద్ధి చెందుతున్న ఏటూరునాగారం మండల కేంద్రంలో రియల్ ఎస్టేట్ రోజురోజుకి కొత్త పుంతలు తొక్కుతోంది.

వ్యవసాయ భూములను ప్లాట్లుగా మార్చి అక్రమంగా ఆ ప్లాట్లలో మట్టి, గ్రావెల్ అడ్డగోలుగా నింపుతున్నారు. ఏటూరునాగారం నేషనల్ హైవే కి కూతవేటు దూరంలో ఎక్కేళ్ళ డబల్ బెడ్ రూమ్ పరిసర ప్రాంతాల్లో, మైనింగ్ మాఫియా రెచ్చిపోతుంది. పగలు రాత్రి అనే తేడా లేకుండా అడ్డగోలుగా అటవీ పరిసర ప్రాంతాల్లో నుండి ఎర్రమట్టి, గ్రావెల్ ను విచ్చలవిడిగా తవ్వుతున్నారు. ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేయాల్సిన రెవిన్యూ శాఖ అధికార యంత్రాంగం

ఇటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదంటే మట్టి దందా ఆకమార్కులతో రెవిన్యూ అధికారులు అంటకాగుతున్నారనే ప్రజల




ఆరోపణలకు బలం చేకూర్చినట్టు అవుతుందని పలు ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఈ అక్రమ దందా వ్యవహారంపై

చరవాణిలో తహశీల్దార్ ను సంప్రదించగా అందుబాటులోకి రాలేదు. అక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ కిరణ్ ను ప్రభాత వార్త వివరణ కోరగా పొంతన లేని సమాధానాలు చెప్పారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న ఈ ఘటనపై రెవిన్యూ శాఖ అధికారుల నిరక్ష్యాన్లికి కారణమేందని ప్రజల ప్రశ్నలకి ఆ శాఖ జవాబు ఇవ్వాలి. మైనింగ్ దందా అరికట్టడానికి ప్రభుత్వం పలు రకాల చర్యలు చేపడుతున్న స్థానిక రెవిన్యూ శాఖ అధికారి యంత్రాంగం తీరుతో ప్రభుత్వ ఆదేశాలను తుంగలో తొక్కినట్లేనని ప్రజలు చర్చించుకుంటున్నారు.



# కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ఇఫ్తార్ విందు, హాజరైన రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ కుంజా సూర్య.

**మంగపేట మార్చి28, ప్రభాత వార్త**

శుక్రవారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క సూచనల మేరకు మంగపేట మండల కేంద్రం లో మసీదు నందు కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిధిగా పాల్గొన్న రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క కుమారుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ, యువ నాయకుడు కుంజా సూర్య ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్, రామాధాన్ ఇస్లామీయా చంద్రమాస పంచాంగం నెల పవిత్ర దైవగ్రంథం ఖురాన్ అవతరించింది రమధాన్ మాసంలోని రమదాన్ పండుగకు మరో పేరు ఈద్ ముల్ ఫిత్రా ఈ నెలలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఫిత్రాజకాత్ దానధర్మాలు చేస్తూ ఉంటారు , అదేవిధంగా పండుగ అనేది ఏ మతానికి సంబంధించింది అయినా సరే దాని వెనుక ఒక సందేశం దాగి ఉంటుంది పండుగ మానవాళికి హితాన్ని బోధిస్తుంది ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే రామదాన్ పండుగ సైతం ఇదే హితాన్ని మానవాళికి అందిస్తుంది అని వివరించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైలా జయరామ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఇస్సార్ ఖాన్, మరియు మైనార్టీ సోదరులు, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మండల సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు





# వరంగల్ అభివృద్ధిపై పొంగులేటి కీలక సమీక్ష..

మొదటిపేజీ తరువాయి

ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ప్రభుత్వం నాలుగు విడతలలో చెల్లింపులు చేస్తుందని, మొదటి విడతలో బేస్ మెంట్ లెవెల్ పూర్తయిన ఇండ్లకు లక్ష రూపాయిలు ఇస్తుందని, బేస్ మెంట్ పూర్తయిన ఇండ్ల వివరాలను హౌసింగ్ విభాగానికి పంపిస్తే తక్షణమే చెల్లింపులు చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఇండ్ల స్థలాలు లేని అర్హత కలిగిన లబ్దిదారులకు ఇప్పటివరకు కేటాయించని 2 బిహెచ్‌కే ఇండ్లను కేటాయించాలని, అలాగే మొండి గోడలతో ఉన్న ఇండ్లను పూర్తిచేయడానికి కాంట్రాక్టర్ ముందుకు రాని పక్షంలో లబ్దిదారులే ఆ ఇండ్లను పూర్తిచేసుకోవడానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని లబ్దిదారులను ఎంపిక చేసి ఇండ్లను కేటాయించాలని సూచించారు. వేసవి కాలంలో ఏ గ్రామంలోగాని, పట్టణంలోగానీ తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా జిల్లా కలెక్టర్లు ఈ అంశానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా అధికారులతో సమన్వయం చేసుకొని అధికారులు వారంలో మూడు రోజులు గ్రామాల్లో పర్యటించాలని సూచించారు. వచ్చే మూడు నెలలు చాలా కీలకమని ప్రజలకు ఎక్కగా తాగునీరు గురించి ఇబ్బంది కలగకుండా, నీళ్లు రావడం లేదన్న విమర్శ రాకుండా పనిచేయాలన్నారు. నీటికొరత ఉన్న ప్రాంతాలలో ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేయడం, చెడిపోయిన బోర్లు, హ్యాండ్ పంపులను తక్షణం మరమ్మతులు చేపట్టాలని సూచించారు. సచివాలయం సమీక్ష జరుపుతున్న మంత్రి పొంగులేటి, చిత్రంలో ఇతర మంత్రులు సీతక్క, కొండా సురేఖ తదితరులు వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ భవన నిర్మాణ పనులను రెండు నెలల్లో పూర్తిచేసి ఆ తర్వాత మరో నెలరోజుల్లో వైద్య సేవలకు అవసరమైన పరికరాలను అమర్చి జూన్ చివరినాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఆసుపత్రి అందుబాటులోకి వస్తే ఉత్తర తెలంగాణ ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. మడికొండ డంపింగ్ యార్డు సమస్యకు వారం రోజుల్లో తాత్కాలిక పరిష్కారం చూపించి ఆ తర్వాత శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. దీనికి సంబంధించి సిడిఎంఎ డైరెక్టర్ శ్రీదేవిని స్వయంగా అక్కడ పర్యటించి పరిష్కార మార్గాలను సూచించాలని ఆదేశించారు. వరంగల్, కరీంనగర్ రహదారి ప్రాంతంలో శాశ్వత డంపింగ్ యార్డు కోసం 150 నుంచి 200 ఎకరాల భూమిని సేకరించాలని కలెక్టర్లను ఆదేశించారు.

వరంగల్ భద్రకాళి చెరువు పూడికతీత పనులను ఎట్టిపరిస్థితులలోను వర్షాకాలం ప్రారంభమయ్యేలోపు పూర్తిచేయాలన్నారు. వరంగల్ స్మార్ట్ సిటీ పనుల విషయంలో అధికారులు ప్రణాళికా బద్ధంగా వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయని రాజేందర్, యశస్విని రెడ్డి, దొంతి మాధవరెడ్డి, నాగరాజు, మురళీనాయక్, రామచంద్ర నాయక్, రేవూరి ప్రకాష్‌రెడ్డి, గండ్ర సత్యనారాయణ, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్, ఆర్ అండ్ బి సెక్రెటరీ హరిచందన, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ కర్ణన్, ఉమ్మడి జిల్లా కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఎడ్లబండ్ల ప్రభలతో వైభవంగా ప్రారంభమైన

# శ్రీశ్రీశ్రీ కొండలమ్మ జాతరమహోత్సవము

-భక్తిశ్రద్ధలతో భక్తులు

**అమ్మవారికి పూర్ణకుంభాలతో ధీపారాధన**

గార్ల, మార్చి28 (ప్రభాతవార్త):

కోరుకున్న భక్తులకు కోటివరాలిచ్చే కొంగుబంగారంగా వెలసిన ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీకొండలమ్మ తల్లి అమ్మవారికి శుక్రవారం వైభవంగా పూర్ణకుంభాలతో ధీపారాధన జరిపించి ఎడ్లబండ్ల ప్రభలతో మొక్కులు చెల్లింపుతో కొండలమ్మ జాతర మహోత్సవం వైభవంగా ప్రారంభమైంది. మహబూబాబాద్ జిల్లా గార్ల మండల పరిధిలోని పినిరెడ్డిగూడెం గ్రామానికి సమీపంలో కొలువై ఉన్న కొండలమ్మ తల్లికి ప్రతియేటా ఉగాది పర్వదినాన్ని పురష్కరించుకొని నాలుగు రోజుల పాటు జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈజాతరలో భాగంగా మొదటిరోజు ఆలయ కమిటి చైర్మన్ బూర్ల మల్లేష్‌గౌడ్, కమిటి సభ్యులు, భక్తులతో కలిసి ఆలయంలో అమ్మవారికి ఉదయాన్నే అభిషేకాలు జరిపించి నూతన పట్టు వస్త్రాలు, పసుపు, కుంకుమ, గంధం సమర్పించి పూలమాలలతో ఘనంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



ఈసందర్భంగా అమ్మవారికి భక్తుల సమక్షంలో పూర్ణకుంభాలతో ధీపారాధన కన్నుల పండువగా నిర్వహించారు. ఎడ్లబండ్ల ప్రభలతో మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీలో భాగంగా సాయంత్రం సమీప పినిరెడ్డిగూడెం గ్రామప్రజలు కొండలమ్మ తల్లికి సన్నాయి మేళతాళాలు, డప్పుచప్పుళ్ళతో ఏర్పాటు చేసిన ఎడ్లబండ్ల ప్రభల ప్రదర్శనలను ఆలయ కమిటి చైర్మన్ బూర్ల మల్లేష్ గౌడ్, కమిటి సభ్యులు, గ్రామపెద్దలతో కలిసి కొబ్బరి కాయలు కొట్టి ప్రారంభించారు. గ్రామంలో ప్రభలతో ప్రదర్శనలతో బయలుదేరి ఆలయానికి చేరుకొని ఆలయం చుట్టు ప్రదక్షణలు చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయకమిటి చైర్మన్ మాట్లాడుతు ఉగాధి పర్వదినాన్ని పురష్కరించుకొని ఎడ్లబండ్ల ప్రభలతో ప్రదక్షణలు చేసి అమ్మవారికి ప్రతియేటా మొక్కులు చెల్లించుకోవడం గత51 సంవత్సరాలుగా ఆనవాయితీగా వస్తుందన్నారు. కోరుకున్న భక్తుల కోర్కెలు తీరుతుండటంతో ఆచల్లని తల్లికి యేటా భక్తుల రద్దిపోటెత్తుతుందని, అమ్మవారిని నమ్ముకున్న భక్తులు ఆచల్లని తల్లిచూపులతో ఇతరదేశాల్లో, రాష్ట్రాలలో ఉద్యోగాల రిత్య స్థిరపడి ఉగాధిన అమ్మవారిని దర్శనం జాతరకు తరలిరావడం గొప్ప విశేషంగా చెప్పుకోవడానికి నిదర్శనమన్నారు. మండలంలోని చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలే కాక చుట్టు ప్రక్కల మండలాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పాలకాయలు కొట్టి పసుపు, కుంకుమలు, గంధం, పూలు సమర్పించి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈకార్యక్రమంలో అమ్మవారి ఆలయకమిటి సభ్యులు, గ్రామపెద్దలు, ప్రముఖులు, యువత, మహిళలు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో సీనియర్ మాజీ పాత్రికేయులు యాకూబ్ కన్నుమూత

గార్ల, మార్చి28 (ప్రభాతవార్త):



పాత్రికేయరంగంలో అనుభవం గడించిన మండల కేంద్రానికి చెందిన సీనియర్ మాజీ పాత్రికేయులు యాకూబ్‌జాని గత కొన్నిరోజులుగా అనారోగ్యానికి గురై జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతు శుక్రవారం కన్నుమూసారు. ఓప్రముఖ దినపత్రికలో మండల పాత్రికేయులుగా పనిచేసి మండల సమస్యలపై స్పందించి ప్రజాసమస్యల పరిష్కారానికి తనవంతు కృషి ఎంతో ఉన్నా కుటుంబంతో పేదరికంలో గడిపి, అనంతరం సామాన్య వ్యక్తిగా పిర్యాదు దారులకు ధరఖాస్తులు రాస్తు గతకొన్ని సంవత్సరాలుగా కుటుంబాన్ని పోషించుకుంటు పేదరికంతోనే గడుపుతు అనారోగ్యానికి గురై తుదిశ్వాస విడిచారు. యాకూబ్‌జానికి భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. గార్ల, బయ్యారం సిఐ రవికుమార్, ఎస్సై రియాజ్‌పాష,లతో కలిసి పౌతికదేహాన్ని సందర్శించి నివాళ్ళు అర్పించి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. టిడబ్ల్యూజె (ఐజెయు) మండల కమిటి, వివిధ పార్టిల నాయకులు, ప్రముఖులు పౌతికదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. అనంతరం మండల పరిధి మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయపార్టిల నాయకులు, ప్రముఖుల ఆర్థిక సహకారంతో దహన సంస్కారాలు నిర్వహించారు.

## నేడు ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్ పర్యటన

మహాముత్తారం, మార్చి 28, (ప్రభాతవార్త

నేడు పెద్దపల్లి జిల్లాలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్ సభ్యుల పర్యటన ఉంటుందని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మహాముత్తారం మండల అధ్యక్షులు రామగిరి రాజు శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు.







## యాకూబ్‌జాని కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి

గార్ల, మార్చి28 (ప్రభాతవార్త):



గతంలో ఓప్రముఖ దినపత్రికలో విలేకరిగా పనిచేసి ప్రజాసమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేసి అనారోగ్యంతో మృతిచెందిన యాకూబ్‌జాని కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని సిపిఎం జిల్లాకార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి, సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్, మండల కార్యదర్శి జంపాల వెంకన్న వేర్వేరుగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యాకూబ్‌జాని మృతదేహాన్ని వేర్వేరు కార్యక్రమాల్లో సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. పాత్రికేయుడిగా ప్రజాసమస్యలపై స్పందించి పత్రిక ద్వారా తనదైన శైలిలో ప్రభుత్వం దృష్టికి తెలిసేలా చేసి తద్వారా ప్రజాసమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేశారని, కనీసం సొంతళ్ళు లేని వృద్దాప్యంలో ఉన్న భార్యకుటుంబానికి ప్రభుత్వం ఇంటిస్థలం కెటాయించి, ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేపట్టి ఆర్థికంగా కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

## నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపిన కాటారం ముస్లింలు...

కాటారం, మార్చి 28, (ప్రభాతవార్త



వక్ఫ్ సవరణ బిల్లు 2024కి నిరసనగా రంజాన్ చివరి శుక్రవారం అల్విదా జుమా నాడు దేశవ్యాప్తంగా ఉన్న ముస్లింలు చేతికి నల్లటి బ్యాండ్లు ధరించాలని ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు (ఏఐఎంపిఎల్‌బి) పిలుపు మేరకు కాటారం ముస్లింలు శుక్రవారం మధ్యాహ్నం మస్జిద్ కు నల్లటి ధరించి హాజరయ్యారు. ఈ సందర్భంగా గారేపల్లి మస్జిద్ ప్రెసిడెంట్ షేక్ అమీర్ మాట్లాడుతూ ..ఈ బిల్లు ముస్లింల మసీదులు, ఈద్గాలు, మదర్సాలు, దర్గాలు, ఖాన్గాలు, స్మశానవాటికలు, ధార్మిక సంస్థలను లాక్కునేందుకు ఉద్దేశించిన కపటకుట్రగా పేర్కొన్నారు. ఈ బిల్లును వ్యతిరేకించడం దేశంలోని ప్రతి ముస్లిం బాధ్యత అని అన్నారు. జుమఅతుల్ విదా ఉన్నందున మసీదుకు వచ్చే సమయంలో ముస్లింలందరూ నల్లటి బ్యాండ్ ధరించి శాంతియుతంగా , మౌనంగా నిరసన తెలపడం జరిగిందన్నారూ. మత పెద్దలు ,ముస్లిం సోదరులు, యువత తదితరులు పాల్గొన్నారు.




## ఉరివేసుకొని వివాహిత ఆత్మహత్య

దుగ్గొండి, మార్చి 28, (ప్రభాతవార్త



ఉరివేసుకొని వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన దుగ్గొండి మండలం తొగర్రాయి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తొగర్రాయి గ్రామానికి చెందిన నల్ల సుధాకర్ ప్రవళిక(27) దంపతులకు ఒక కూతురు కుమారుడు ఉన్నారు. సుధాకర్ కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. శుక్రవారం మధ్యాహ్నం భర్త సుధాకర్ కూలి పనులకు వెళ్లగా ఇంట్లో ఎవరు లేని సమయంలో భార్య ప్రవళిక ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఆమె మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది. మృతురాలి తల్లి రాద ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు దుగ్గొండి ఎస్ఐ నీలోజు వెంకటేశ్వర్లు తెలిపారు.

## మనస్థాపం చెందిన యువకుడు మృతి

నెక్కొండ, మార్చి 28, (ప్రభాతవార్త



మనస్థాపం చెందిన ఓ యువకుడు మృతిచెందిన సంఘటన మండలంలోని దీక్షకుంట్ల గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ముదుసు సాయి(28) ప్రైవేటు ఉద్యోగం చేస్తూ జీవనం సాగించేవాడు దీక్షకుంట్ల గ్రామంలోనే ఒక అమ్మాయిని ఇష్టపడా ఇరువురు పెద్దలు అంగీకరించి మూడు నెలల తర్వాత పెళ్లి చేస్తామని చెప్పగా మృతుడు తన పెళ్లి లేటవుతుందని, మనస్థాపం చెంది క్షణికావేశంలో ఉరివేసుకోగా వెంటనే గమణించిన తల్లిదండ్రులు ఆసుపత్రికి తరలించగా వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. తండ్రి ముదుసు నరసింహస్వామి ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్ఐ మహేందర్ తెలిపారు.

## వాటర్ ట్యాంకర్‌ను ఢీకొన్న లారీ

**- ఇరువురికి తీవ్రగాయాలు**

చిల్పూర్, మార్చి 28 (ప్రభాతవార్త :



చిల్పూరు మండలం నష్కల్ జాతీయ రహదారి వద్ద వాటర్ ట్యాంకర్‌ను లారీ ఢీకొన్న సంఘటనలో ఇరువురికి తీవ్రగాయాలయ్యాయి.



సంఘటనకు సంబంధించి ఎస్ఐ సిరిపురం నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం. హైదరాబాద్ నుండి హన్మకొండకు వెళ్తున్న లారీ నష్కల్ బస్టాండ్ సమీపంలో రోడ్డుకు ఇరువైపుల ఉన్న చెట్లకు నీరు పోస్తున్న వాటర్ ట్రైంకర్‌నూ అతివేగంతో లారీ ఢీకొట్టింది. ఈసంఘటనలో ట్రాక్టర్ డ్రైవర్‌తోపాటు చెట్లకు నీరుపట్టే వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. సంఘటనలో గాయపడిన ఇద్దరిని ఎస్ఐ నవీన్ కుమార్ హాస్పిటల్ కు తరలించడం జరిగిందని తెలిపారు.




## కోటగుళ్ళ లో ఆలయ ధర్మకర్త ఏవిఎల్ యన్ రావు పూజలు

*గణపురం మార్చి 28 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శుక్రవారం మాస శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ ధర్మకర్త అట్లూరి వెంకట లక్షి ్మ నరసింహారావు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి గణపతి, నందీశ్వరుడు, గణపేశ్వరునికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## తెలంగాణలో ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్న బిజెపి

### తెలంగాణ బిజెపి అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి

*గణపురం మార్చి 28 ప్రభాతవార్త*

తెలంగాణలో ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషిస్తుంది బిజెపి అని తెలంగాణ బిజెపి అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి సత్యపాల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ బుధవారం నిర్వహించిన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడానికి సమయం సరిపోతుందన్నారు. రాష్ట్రంలో తాగు సాగు నీరందక రైతాంగం ఇబ్బంది పడుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. తెలంగాణ వ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై తమ పార్టీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు చట్టసభల్లో ప్రభుత్వాన్ని నిలదీశారని ఆమె అన్నారు. రాష్ట్రంలో విద్యారంగం నిర్వీర్యమైందని విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కీర్తి రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో బిఆర్ఎస్ పార్టీ ప్రజా సమస్యలను ప్రస్తావించడంలో విఫలమైందని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆరోపణలు చేయడం తిరిగి కాంగ్రెస్ బిఆర్ఎస్ పై ఆరోపణలు చేయడం జరిగిందే తప్ప ప్రజా సమస్యలను ప్రస్తావించడంలో రెండు పార్టీలు విఫలమయ్యాయని అన్నారు. చట్టసభల సమయం వృధా అవ్వడం తప్ప ప్రజా సమస్యలపై చర్చించిన పాపాన పోలేదన్నారు. అదేవిధంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నియోజకవర్గ సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించడంలో విఫలమయ్యారని మొక్కుబడిగా కొన్ని విషయాలు మాత్రమే అసెంబ్లీలో ప్రస్తావించారని కీర్తి రెడ్డి ఈ సందర్భంగా అన్నారు. ముఖ్యంగా మండలంలోని గాంధీ నగర్ లో ఇండస్ట్రియల్ కార్యులర్ కోసం శిలాఫలకం వేసి సంవత్సరం గడుస్తున్నా ఇప్పటివరకు ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఆమె విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నిశిదర్ రెడ్డి, పార్లమెంట్ కో కన్వీనర్ ప్రసాద్ రావు, గణపురం మండల శాఖ అధ్యక్షులు ఊర నవీన్ రావు,రేగొండ మండల మాజీ అధ్యక్షులు తిరుపతి రెడ్డి,సోషల్ మీడియా కన్వీనర్ దుగ్యల రామ్ చందర్ రావు, నాయకులు మంద మహేష్, ప్రవీణ్, రాజు, విప్లవ రెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు.



## వాల యాదగిరిరావుకు పుట్ట మధు పరామర్శ

*మల్హర్ రావు, మార్చ్ 29, ప్రభాతవార్త*



మండలంలోని ఎడ్లపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వాలా యాదగిరి రావు ను మంథని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పుట్ట మధుకర్ పరామర్శించారు. ఇటీవల యాదగిరి రావు తల్లి రమాదేవి మృతి చెందగా శుక్రవారం జరిగిన దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పుట్ట మధు మాట్లాడుతూ ధైర్యంగా ఉండాలని పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ముందస్తు ఉగాది వేడుకలు

*మహాదేవపూర్, మార్చి 28, ప్రభాతవార్త*



మహాదేవపూర్ మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముందస్తు ఉగాది వేడుకలు సాంస్కృతిక విభాగం కన్వీనర్ డాక్టర్ పోరిక రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ,విద్యార్థులకు స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జె. విజయ్ కుమార్ మరియు కన్వీనర్ డాక్టర్ పి.రాజు మాట్లాడుతూ... భారతీయ సాంప్రదాయం ప్రకారం చైత్ర శుక్ల పాడ్యమినాడు అనగా ఉగాది రోజున సృష్టి జరిగిందని పురాణాలలో చెప్పబడిందనీ, ఉగాది అనే పదంలో "ఉగ" అనగా నక్షత్రాల గమనం అని "ఆది" అనగా ప్రారంభంగా పరిగణిస్తారని, ఉగాది రోజు నుండే నూతన సంవత్సరం ప్రారంభం కాబట్టి తెలుగువారి మొదటి పండుగనీ, ఈరోజున గుమ్మాలకు మామిడి తోరణాలు కట్టి కొత్త పనులు మొదలుపెట్టడం పరిపాటి. తీపి, పులుపు, ఉప్పు, కారం,చేదు, వగరు అనే ఆరు రుచులు కలిగిన ఉగాది పచ్చడి తెలుగు వారికీ ప్రత్యేకం అని అన్నారు. జీవితంలో ఎదురయ్యే కష్ట సుఖాలు, సవాళ్ళని సంయమనంతో స్వీకరించి మంచి దృక్పథంతో ముందుకు వెళ్లాలన్నారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా పలు కార్యక్రమాలు చేసినందుకు విద్యార్థులను అభినందించారు. ప్రిన్సిపల్ జె. విజయ్ కుమార్, సాంస్కృతిక విభాగం కన్వీనర్ డాక్టర్ పి. రాజు, అధ్యాపక బృందం డాక్టర్ శ్రీనివాస్ వేముల రమేష్, రమేష్, రాజేందర్, , మున్నయ్య, పరశురాములు, రవీందర్ మాధురి, రమ్య మరియు అధ్యాపకేతర బృందం శ్రీధర్, రవీందర్, శివ, భాగ్యలక్షి ్మ పాల్గొన్నారు.

## జమాల్‌పురంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ



*పర్వతగిరి, మార్చి 28, ప్రభాతవార్త*

పైలెట్ ప్రాజెక్టుకు ఎంపిక చేయబడిన జమాల్‌పురం గ్రామంలో ల్యాదెల్ల హేమంత్ ఇంటికి టార్గెట్ పూర్తి చెయ్యడంలో భాగంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్‌నాగరాజు ఆదేశాల మేరకు కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు జన్ను కనకయ్యయాదవ్ ముగ్గు, భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, బాల్లె మల్లేశం, గోదారి నరేష్, బైరబోయిన సదయ్య, కారింగుల కిషన్, కార్యదర్శి దివ్య, అడ్డూరి సోమయ్య, బండి సారయ్య, గూడూరు సారంగపాణి, పిడుగు ఎల్లయ్య, పిడుగు రమేష్, కొల్లూరి సమ్మయ్య,

## పలిమెలలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ సన్నాహక సమావేశం

### పాల్గొన్న జంగా రాఘవ రెడ్డి, దుదిల్ల శ్రీను బాబు

*మహాదేవపూర్ (పలిమెల), మార్చి 28, ప్రభాతవార్త*



పలిమెల మండల కేంద్రములో శుక్రవారం రోజున ఏఐసీసీ మరియు టిపిసిసి ఆదేశాల మేరకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు నాయకత్వంలో పలిమెల మండలం కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మెన్, మంథని నియోజకవర్గ కో ఆర్డినేటర్ జంగా రాఘవ రెడ్డి మరియు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు పాల్గొని మాట్లాడుతూ....రాజ్యాంగ పరిరక్షణ లక్ష యంగా చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ మంథని వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో అమలు చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో పాదయాత్రలు చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, ఈ కార్యక్రమంలో కలిసి కట్టుగా విచ్చేసి కార్యాచరణలో భాగస్వామ్యం కావాలని అన్నారు. కార్యక్రమంలో జంగా రాఘవరెడ్డి, దుద్దిల్ల శీను బాబు తో పాటు మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఆరూరి

*పర్వతగిరి, మార్చి 28, ప్రభాతవార్త*



వర్దన్నపేట నియోజకవర్గం పర్వతగిరి మండలం ఏనుగల్లు గ్రామానికి చెందిన తక్కళ్లపల్లి భాస్కర్‌రావు తల్లి తక్కళ్లపల్లి సుభద్రదేవి మరణించగా వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌లు పరామర్శించి నివాళ్లర్పించారు. వారితో పాటు వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, మాజీ ఎమ్మెల్యే తక్కల్లపల్లి రాజేశ్వరావు, తదితరుల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడిగా రాము

*నెల్లికుదురు మార్చి 28 :*

బి ఆర్ ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడిగా ఎర్రబెల్లిగూడెం గ్రామానికి చెందిన గడ్డల రామును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పరిపాటి వెంకట్ రెడ్డి తెలిపారు మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ అధిష్టానం ఆదేశం మేరకు ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు బత్తిని అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు, ఎర్రబెల్లిగూడెం బీ.ఆర్.ఎస్ గ్రామ శాఖ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్రబెల్లిగూడెం గ్రామశాఖ ఆధ్యక్షుడిగా గజ్జి అశోక్, గ్రామ సోషల్ మీడియా ప్రతినిధిగా గుండెబోయిన సంతోష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరూ సైనికుల కృషి చేయాలని తెలిపారు పార్టీ అభివృద్ధికై పాటుపడిన వారికి పార్టీ అధిష్టానం సముచిత స్థానం కల్పిస్తుందని తెలిపారు. అనంతరం ఏకగ్రీవంగా ఎన్నికైనా వారికి నియామక పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి మాజీ జెడ్పిటిసి మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి వెన్నాకుల శ్రీనివాస్ ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు బత్తిని అనిల్ గౌడ్ నెల్లికుదురు పట్టణ శాఖ అధ్యక్షుడు గొట్టిముక్కుల ఆదిరెడ్డి, నాయకులు గాదె మదార్ తదితరులు పాల్గొన్నారు.



# హిందువులపై ముస్లిం యువకుల గ్యాంగ్ దాడులను ఖండించండి

## హనుమకొండ బిజెపి జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి

*మార్చి 28, ప్రభాతవార్త బాలసముద్రం :*

హిందువులపై ముస్లిం గ్యాంగ్ దాడులను నిరసిస్తూ శుక్రవారం హనుమకొండ జిల్లా బిజెపి అధ్యక్షులు కలను సంతోష్ రెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొలను సంతోష్ రెడ్డి మాట్లాడుతూ, 30 మంది ముస్లిం అబ్బాయిలు గ్యాంగ్ ఏర్పడి హిందూ యువకులపై దాడులకు పాల్పడుతోందని తీవ్రంగా హెచ్చరించారు.. బోనాలు నుండి ప్రారంభమైన ఈ అల్లర్లు సంక్రాంతి పండుగకు కూడా కొనసాగాయని, ఇటీవల ఓ హిందూ వ్యక్తిని కిడ్నాప్ చేసి దాడి చేసిన ఘటన దారుణమని అన్నారు. పోలీసుల విధి ఏమిటి?



ఇలాంటి సంఘటనలను పూర్తి స్థాయిలో దర్యాప్తు చేసి, ఈ గ్యాంగ్‌లో ఉన్న వారిని వెంటనే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. హనుమకొండ, వరంగల్ నగరాలు పశ్చిమ బెంగాల్, కేరళ, హైదరాబాద్ పాతబస్తీ లాంటి మత సంక్షోభ కేంద్రాలుగా మారకూడదని స్పష్టం చేశారు. అందువల్ల పోలీసు శాఖ, ఇంటెలిజెన్స్ విభాగం ప్రత్యేక దృష్టి పెట్టి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని బీజేపీ అధికారులను డిమాండ్ చేసింది. హిందువుల భద్రత, తెలంగాణ రాష్ట్రంలో శాంతి, భద్రతల పరిరక్షణకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ బిజెపి అధ్యక్షుడు గంటా రవి, పరకాల ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళిప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం, సతీష్ , 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి, శివకుమార్, హనుమకొండ ఎస్సీ మోర్చా అధ్యక్షులు మధు, హసన్పర్తి మండలం అధ్యక్షులు తిరుపతి, జిల్లా కార్యవర్గ సభ్యులు అరణ్య రెడ్డి, సంపత్ రెడ్డి పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల 60 ఏళ్ల కలను సహకారం చేసింది బిఆర్ఎస్

## పార్టీ మాజీ చీఫ్ విప్ హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్

*మార్చి 28, ప్రభాతవార్త బాలసముద్రం :*

తెలంగాణ ప్రజల 60 ఏళ్ల కలను సహకారం చేసింది బిఆర్ఎస్ పార్టీయే అని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. బాలసముద్రంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఒకే ఒక్కడిగా మొదలైన కేసీఆర్ తెలంగాణ కోసం తెగించి కొట్లాడారు.త్యాగాలు పోరాటాల ద్వారా తెలంగాణను సాధించిన నేత కేసీఆర్ అని అన్నారు.25 ఏండ్ల పాటు ప్రజల ఆకాంక్షల మేరకు బీఆర్ఎస్ పార్టీ పని చేసింది, 14 ఏండ్ల పాటు తెలంగాణ కోసం కొట్లాడాం, 10 ఏండ్ల పాటు కేసీఆర్ నేతృత్వంలో నూతనంగా ఏర్పడిన తెలంగాణను దేశంలోనే నెంబర్ 1 గా నిలిపారు.దేశాన్ని తెలంగాణ వైపు చూసేలా చేసిన నాయకుడు కేసీఆర్.స్వరాష్ట్ర ఉద్యమ సమయంలో కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం



అంతా తిరిగి ఈ ప్రజల సమస్యలను తెలుసుకొని ప్రజల అభీష్టం మేరకు పని చేయడం జరిగింది.ఏప్రిల్ 27న హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో లక్షలాది మందితో సభ నిర్వహించనున్నాం అని అన్నారు.మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూఉమ్మడి వరంగల్ జిల్లా లో 25 ఏండ్ల సభ నిర్వహించేందుకు నిర్ణయించిన కేసీఆర్ కి కృతజ్ఞతలు అని అన్నారు.ఎల్కతుర్తి మండల కేంద్రంలో 1200 ఎకరాల్లో సభ నిర్వహించేందుకు స్వచ్ఛందంగా రైతులు వారు భూములు ఇచ్చేందుకు ముందుకు వచ్చారు, వారి కృతజ్ఞతలు అని అన్నారు.సభకు వచ్చే ప్రజల అందరికీ తాగునీరు, మజ్జిగ, ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నాం, సభ కోసం అన్ని అనుమతులు కోసం అప్లై చేయడం జరుగుతోంది అని అన్నారు.మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ బాబు మాట్లాడుతూ25 ఏండ్ల సభ నిర్వహించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాం.రాష్ట్రం నుంచి వచ్చే ప్రజలందరికి అసౌకర్యం కలగకుండా చూస్తాం, వాలంటీర్లను ఇప్పటికే తీసుకోవడం జరిగింది, వాహనాలు, ఇతర పార్కింగ్ స్థలాలను గుర్తించడం జరిగింది అని అన్నారు.మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ.తెలంగాణ కోసంమే పుట్టిన పార్టీ బీఆర్ఎస్, 25 ఎండ్లు తెలంగాణ కోసం, తెలంగాణ ప్రజల కోసమే పని చేసిన పార్టీ మాది, మా నాయకుడు కేసీఆర్, మరో 25 ఏండ్ల కోసం మార్గనిర్దేశం చేసేందుకు సభ పెడుతున్నాం అని అన్నారు.మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూతెలంగాణ ప్రజల అభీష్టం మేరకు నడిచే పార్టీ బీఆర్ఎస్, పార్టీ 25 ఏండ్ల పండుగను అందరం కలిసి విజయవంతం చేస్తాం అని అన్నారు.మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య మాట్లాడుతూతెలంగాణ ప్రజల కోసమే పుట్టిన పార్టీ బీఆర్ఎస్, కేసీఆర్ లక్ష్యం తెలంగాణ, సాదించిన తెలంగాణ అభివృద్ధి పథంలో నిలిపిన నేత కేసీఆర్ అని అన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

## ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

*పరకాల మార్చి 28 (ప్రభాత వార్త)*



పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత మత సమరయస్యానికి ప్రతీక అని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం పరకాల పట్టణంలోని జామ మసీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో పాటించే ఉపవాస దీక్షలు ఎంతో భక్తి శ్రద్ధలతో పాటిస్తారని, అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరికీ ఉండాలని కోరారు. మత పెద్దలతో ప్రత్యేక ప్రార్థన నిర్వహించిన.. అనంతరం ముస్లిం సోదరులకు ఉపవాస దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పవిత్రమైన రంజాన్ మాసంలో చిన్నపిల్లల నుంచి మొదలుకొని వృద్ధుల వరకు కఠోర నియమాలతో ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయం అన్నారు. రంజాన్ మాసం మతసామారాస్యానికి ప్రతికగా నిలుస్తుందన్నారు. ఇఫ్తార్ విందులతో సోదర భావం పెంపొంది, ప్రజల మధ్య ఐక్యత పెరుగుతుందన్నారు. అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుఖశాంతులతో ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షి ంచారు. ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పొట్టకొడుతున్న ఆటోలు!!

## డబ్బా వ్యాపారులు!!

## నడిరోడ్డు మీద అడ్డగోలుగా ఆటోలు

*(పరకాల ప్రభాతవార్త)*



పరకాల హుజురాబాద్ రహదారిలోని ఈద్గా మైదానం ప్రాంతంలో కొందరు ఉపాధి కోసం డబ్బాలు ఏర్పాటు చేసుకున్నారు. అందుకుగానూ మసీదు కమిటీకి ప్రతినెల కారాయ కూడా చెల్లిస్తున్నారు. ఆ డబ్బా నిర్వాహకులు అందులో వివిధ రకాల వ్యాపారం చేస్తూ జీవనోపాధి పొందుతున్నారు. అలాంటి వారి పట్ల అడ్డగోలు ఆటోలు శాపంగా పరిణమించాయి. ఆ ప్రాంతంలోని డబ్బాల్లో కొనసాగే వ్యాపారాలు జనానికి కనబడకుండా ఆటోలు ఆటంకం ఏర్పడుతున్నాయి. దాంతో వ్యాపారం లేక జీవనోపాధి కరువై పోయిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే డబ్బాల వారి ముందు కూడా బజ్జీల బండి పెట్టుకోవడానికి కూడా అనుమతి ఇచ్చిందని తెలిసింది. అంతేగాకుండా కమిటీ వారు ఎప్పుడు బండి తీసివేయన్న తీసివేస్తానని పత్రం కూడా రాసి ఇచ్చినట్లు తెలిసింది. ఈ మేరకు సదరు డబ్బా వ్యాపారులు తమముందు ఆటోలు, బజ్జీల బండి నిలవకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, పరకాల మున్సిపాలిటీ కమిషనర్ లకు ఈ నెల 324న వినతిపత్రం అందజేశారు. తమముందు ఉండే ఆటోలు, ఇతరత్రా నిర్వాహకులను అడ్డు తొలిగించి ఆదుకోవాలని కిరాయి దారులు మహ్మద్ అల్లావుద్దీన్, కె. రాజు, ఎం.రాజన్న, ఎండి.సుల్తాన్ లు వేడుకున్నారు.




# బండి ని పరామర్శించిన మాజీ జడ్పిటిసి

*హసన్ పర్తి, మార్చి 28, ప్రభాతవార్త.*



హసన్ పర్తి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బండి రజనీ కుమార్ తల్లి మరణించిన విషయం తెలుసుకున్న వర్ధన్నపేట మాజీ జడ్పిటిసి మార్గం బిక్షపతి శుక్రవారం బండి రజనీకుమారు ఇంటికి వెళ్లి పరామర్శించారు. మృతురాలి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో వర్ధన్నపేట మాజీ ఎంపీపీ అప్పారావు, సిలువేరు కుమారస్వామి, ఎలుక రాజు కుమారస్వామి,హసన్ పర్తి విలేకరులు వేల్పుల ఓదెలు, ఎర్ర కుమారస్వామి, దుర్గాప్రసాద్, పంచాయతీ కార్యదర్శి వెంకన్న, టిఆర్ఎస్ కార్యకర్తలు పప్పుల బిక్షపతి, జన్ను కిషన్ తదితరులు ఉన్నారు.

# డి టి ఎఫ్ మండల శాఖ అధ్యక్షునిగా శ్రీనివాస్

*హసన్ పర్తి, మార్చి 28, ప్రభాతవార్త.*



డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ( డి టి ఎఫ్) హసన్ పర్తి మండల శాఖ అధ్యక్షునిగా తాడూరి శ్రీనివాస్ ఎన్నికైనట్లు రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి తెలిపాడు. శుక్రవారం హనుమకొండ డిటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసుకున్న సర్వసభ్య సమావేశంలో మండల కమిటీని ఎన్నుకున్నట్లు ఆయన తెలిపాడు . ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీనివాసరెడ్డి సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ డిటిఎఫ్ సభ్యులు వృత్తి నిబద్ధత, సామాజిక బాధ్యత కలిగి సమాజంలో ముఖ్యపాత్ర వహించాలని కోరారు. డిటిఎఫ్ చైతన్యవంతమైన సంస్థ, ఉపాధ్యాయుల వృత్తిపర సమస్యలే కాకుండా సామాజిక సమస్యల పట్ల స్పష్టమైన అవగాహనతో అనేక పోరాటాలు చేస్తున్న సంఘం డిటిఎఫ్ అని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో పేద మధ్యతరగతి ప్రజల పిల్లలకు డిటిఎఫ్ ఉపాధ్యాయులు నాణ్యమైన విద్య అందించి సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. మండల శాఖ నివేదిక గోపగోని రాజయ్య ప్రవేశపెట్టిన అనంతరం నూతన కార్యవర్గానికి ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల అధికారిగా ఉప్పలయ్య, ఎన్నికల పరిశీలకులుగా భాస్కర్ రెడ్డిలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ ఉప్పలయ్య జిల్లా బాధ్యులు తీ. అంజనీదేవి, సారంగపాణి, భాస్కర్ రెడ్డిలతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల శాఖ ఉపాధ్యక్షులుగా జే ఉషారాణి, పి ఉదయ్ సింగ్, ప్రధాన కార్యదర్శిగా గోపగాని రాజయ్య, కార్యదర్శులుగా జి అజయ్, జి లలిత, బి రామచంద్ర లను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపాడు.

# కాషాయ జెండాల పంపిణీ

*పరకాల మార్చి 28 (ప్రభాత వార్త)*



ఉగాది పండుగను పురస్కరించుకుని బీజేపి పట్టణ శాఖ ఆద్వర్యంలో పరకాల పట్టణంలోని 9వ వార్డులో శుక్రవారం ఇంటింటి కి కాషాయ జెండాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉగాది పండుగ రోజు ప్రతి ఇంటి పై కాషాయ ఎగరవేయాలన్నారు.ఈ కార్యక్రమంలో 9వ వార్డు నాయకులు సంగా పురుషోత్తం, పట్టణ శాఖ అధ్యక్షుడు గాజుల నిరంజన్మాజీ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి,నాయకులు కుక్కల విజయకుమార్, మార్త బిక్షపతి మార్త రాజభద్రయ్య, సంగా నరేష్, మెంతుల సురేష్,ఆకుల రాంబాబు, కానుగుల గోపీనాథ్, వేముల అశోక్, కందుకూరి గిరిప్రసాద్,గాజర్ల సదానదం దాసరి శ్రీధర్,మోహన్ పాల్గొన్నారు.

# మొక్కజొన్న విత్తనోత్పత్తి రైతులకు న్యాయం దిశగా అడుగులు..

**ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త,**

ములుగు జిల్లాలోనీ వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం మండలంలలో విదేశీ బహుళ జాతి మొక్కజొన్న విత్తనోత్పత్తి సాగుతో తీవ్రంగా నష్టపోయి, అనారోగ్యం పాలైన రైతుల సమస్యలపై మార్చి 23న ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం వేదికగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ,రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి సమావేశం నిర్వహించిన సంగతి పాఠకులకు విధితమే.కోదండ రెడ్డి ఆధ్వర్యంలో మొక్కజొన్న విత్తనోత్పత్తి సాగు చేసి నష్టపోయిన రైతులతో,అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో అందరి అభిప్రాయాలు సేకరించి రైతులకు తక్షణమే న్యాయం జరిగే విధంగా పలు సూచనలు చేయడం జరిగినది.తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి సూచనలకు అనుగుణంగా జిల్లా అధికార యంత్రాంగము నేటి వరకు తీసుకున్న చర్యలను జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో వివరించడం జరిగింది. కమిషన్ సూచించిన విధంగా ఆత్మహత్య చేసుకున్న రైతు యొక్క గృహాన్ని త్రీ మెన్ కమిటీ సందర్శించి నివేదికను తయారుచేసి జిల్లా అడ్మినిస్ట్రేషన్ కి పంపడం జరిగిందనీ తెలిపారు. దీంతోపాటుగా మృతుని యొక్క కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం 25 వేల ఆర్థిక సహాయం, ట్రైబల్ వెల్ఫేర్ ఫండ్ ద్వారా జీవోఎంఎస్ నెంబర్.70 ప్రకారము మంజూరు చేయడం జరిగిందన్నారు.అదేవిధంగా ఎన్.ఎఫ్.బి.ఎస్. స్కీం కింద 20 వేల ఆర్థిక సహాయం చేయుటకు గాను,చేయూత పోర్టల్ ద్వారా అప్డేట్ చేయడం జరిగినదని వివరించారు. అదేవిధంగా కమిషన్ యొక్క మరొక సూచన ప్రకారం మృతుని యొక్క పిల్లలను ఏహెచ్ఎస్ బాయ్స్ లక్ష్మి నగర్, టీ డబ్ల్యూ పిఎస్ చిరుతపల్లి నందు అడ్మిషన్ చేయడం జరిగినదన్నారు. ఇంకొక కూతురిని స్థానిక అంగన్వాడీలో చేర్పించడం జరిగినదన్నారు.

**పంట నష్టానికి సంబంధించిన నష్టపరిహారాన్ని నిర్దేశించుటకు శనివారం** 29.3.2025 నాడు కంపెనీ యొక్క ప్రతినిధులు, ఆర్గనైజర్స్ తో కలెక్టరేట్ లో సమావేశం ఏర్పాటు చేస్తున్నామన్నారు. సమావేశంలో పూర్తి నష్టపరిహార విలువను నిర్ధారించి నష్టపోయిన రైతులకు నేరుగా వారి అకౌంట్లో నష్టపరిహార మొత్తాన్ని వేయుటకు



చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం మండలాలలో మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి మొక్కజొన్న విత్తనోత్పత్తి సాగులో పాల్గొన్న ప్రతి కుటుంబంలోని వ్యక్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి సరిపడు మందులను కూడా పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తెలిపారు.

## ములుగు వార్త

## పసరలో అంగడి వేలం పాట



**గోవిందరావుపేట ప్రభాతవార్త.**

మండలంలోని పసర నాగారం గ్రామపంచాయతీ అంగడి వేలం పాట శుక్రవారం గ్రామపంచాయతీ ఆవరణలో పసర గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్, తహసీల్దార్ అధికారి సృజన్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. సీల్డ్ కవర్ ద్వారా వేలం నాలుగు లక్షల 50 వేల ఐదు వందల రూపాయలకు, పసర గ్రామానికి చెందిన పోలబోయిన వెంకటకృష్ణ కు పాట దక్కడం జరిగిందని గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ తహసిల్దార్ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ శ్వేత, టెండర్ దారలు పాల్గొన్నారు.

# టిఎన్జివోస్ యూనియన్ ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు

**విశ్వ వసునామ సంవత్సరంలో ఉద్యోగులందరికీ శుభం**

**టీఎన్జీవోస్ ములుగు జిల్లా అధ్యక్షుడు పోలురాజు**

**టీఎన్జీవో ములుగు జిల్లా కార్యదర్శి మేడి చైతన్య**

**ములుగు, మార్చి 28, ప్రభాతవార్త :**

టిఎన్జివోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు శ్రీ పోలురాజు ఆధ్వర్యంలో ఈరోజు టీఎన్జీవోస్ భవన్ ములుగులో ముందస్తు ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పోలురాజు మాట్లాడుతూ ములుగు జిల్లా ప్రజలకు ఉద్యోగ ఉపాధ్యాయ మిత్రులకు టిఎన్జీవోస్ బాధ్యులందరికి "శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది "శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ తెలుగు సంవత్సరాది అందరి జీవితాలలో సుఖసంతోషాలను తీసుకురావాలని ఉద్యోగుల సమస్యలన్నీ పరిష్కారం అయ్యి మంచి ఫిట్మెంట్ తో పి ఆర్ సి ని , పాత పెన్షన్ సాధించాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా టీజీవో అధ్యక్షులు శ్రీ ఎం. సంపత్ రావు, కార్యదర్శి కె.జీవన్ కుమార్, అసోసియేట్ అధ్యక్షులు శ్రీ ఆర్ రామకృష్ణ పాల్గొని ముందస్తు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్జివోస్



యూనియన్ ములుగు జిల్లా కార్యదర్శి మేడి చైతన్య, వైస్ ప్రెసిడెంట్ కే సరిత, శ్రీనివాస్ ప్రదీప్, జాయింట్ సెక్రెటరీ శ్రీవాణి, బి శ్రీధర్ రావు, పంచాయతీ సెక్రటరీల ఫోరం అధ్యక్షులు పిట్టల రవి, ఎటుర్ నాగారం, యూనిట్ కార్యదర్శి బి అశోక్, కవిత సౌమ్యారెడ్డి జయ రజిని, శిల్పా తేజస్విని ఓదెమ్మ, సరోజ, ప్రియదర్శిని, పరం సింగ్ చంద్రశేఖర్, ధీరజ్ రెడ్డి, నరేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు మొదలగు వారు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో విందులో పాల్గొన్న బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు...

కాకులమర్రి లక్ష్మి ్మ నరసింహరావు.





**ఏటూరునాగారం రూరల్, మార్చి 28, ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని జమా మసీద్ లో రంజాన్ పర్వదిన సందర్భంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపిన ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మి ్మనరసింహారావు, ఇఫ్తార్ విందు కార్యక్రమంలో లక్ష్మి ్మనరసింహారావు మాట్లాడుతూ, రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలుపుతూ, ఇఫ్తార్ విందులు ప్రజల మధ్య స్నేహభావం పెంపొందించడానికి తోడ్పడతాయని, అల్లా దయతో అందరూ సుఖశాంతులతో, సహోదర భావంతో మెలగాలని ఆకాంక్షి ంచారు. ప్రజలంతా సోదరభావంతో మెలగాలని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్, ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఖాజా పాషా, తుమ్మ మల్లారెడ్డి, ఎండి వలీబాబా, మాజీ ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవిందు నాయక్, కాకులమర్రి ప్రదీప్ రావు, తాడూరి రఘు, ఎస్.కె అజ్మత్ ఖాన్,, దన్నపునేని కిరణ్, నూతి కృష్ణమూర్తి, కుమ్మరి చంద్రబాబు, కావేరి చిన్ని కృష్ణ, జాడి బోజారావు, మత గురువులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**ముస్లిం మహిళలకు చీరలకు పంపిణీ**

**ముఖ్య అతిథులుగా హాజరైన ఇంజాల బిక్షపతి గౌడ్ సీనియర్ జర్నలిస్ట్ నల్లబెల్లి సాంబయ్య**



**ములుగు, మార్చి 28, ప్రభాత వార్త :**

ములుగు జిల్లా కేంద్రంలో అమ్మ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు బాబా ఖాన్ ఆధ్వర్యంలో ములుగు పట్టణంలోని ముస్లిం మహిళలకు బీద మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరిగినది అనంతరం రంజాన్ పండుగ సందర్భంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజలు బిక్షపతి గౌడ్ చేతుల మీదుగా చీరలు పంపిణీ చేయడం జరిగింది అనంతరం ముంజలు బిక్షపతి గౌడ్ ను సన్మానించడం జరిగింది. అనంతరం ముంజల మాట్లాడుతూ రంజాన్ సందర్భంగా ముస్లిం బీద మహిళలకు బీద మహిళలకు అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేయడం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం చాలా గర్వించదగ్గ విషయం అమ్మ ఫౌండేషన్ గారిని కొనియాడిన ముంజల బిక్షపతి గౌడ్ గత మూడు సంవత్సరాల నుండి నా చేతుల మీదుగా రంజాన్ పండుగ సందర్భంగా బీద మహిళలకు చీరలు పంపిణీ చేయడం నిత్యవసర వస్తువులు పంపిణీ చేయడం చాలా గర్వించదగ్గ విషయం అని ముంజాల బిక్షపతి గౌడ్ అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో లక్ష్మీదేవి పేటలో ఇఫ్తార్ విందు

**కులమతాలకతీతంగా సమైక్యతతో ఉండాలి**

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చెన్నోజు సూర్యనారాయణ**

**వెంకటాపూర్, మార్చి 28, ప్రభాతవార్త :చీ**

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీ ్మదేవి పేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ముస్లిం సోదరులకు శుక్రవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చేన్నోజు సూర్యనారాయణ మాట్లాడుతూ కులమతాలకతీతంగా ప్రతి ఒక్కరు సమైక్యతతో కలిసి ఉండాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చెన్నో జు సూర్యనారాయణ అన్నారు. ముస్లిం మైనార్టీ సోదరుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు రూపొందించిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్ టి సెల్ మండల అధ్యక్షుడు మూడు వీరేష్, గ్రామ కమిటీ అధ్యక్షుడు కొండ తిరుపతి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కట్టే కోళ్ల వెంకటేష్, నాయకులు చిర్ర వీరస్వామి, జనకరాజు, గాజువెన రమేష్, చిరవీరస్వామి, పున్నం, పత్రి దశరథం, గాజర్ల సమ్మయ్య, మదీనా మజీద్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి సర్వర్ అహ్మద్, మైనార్టీ పెద్దలు సాధి క్, ఉస్మాన్ అలీ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే దొంతికి మంత్రి పదవి కేటాయించాలి

**-రాజకీయ నిబద్ధతకు నిజాయితీకి నిదర్శనం దొంతి**

**-పీసీసీ సభ్యులు పెండెం రామానంద్**



నర్సంపేట, మార్చి 28, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో కంగ్రెస్ ప్రభుత్వంలో మరో ఆరు మంత్రి పదవులను భర్తీ చేయాలని చూస్తున్న నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ నాయకుడు రాజకీయ నిబద్ధతకు నిజాయితీకి నిదర్శనమైన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి మంత్రి పదవి కేటాయించాలని పిసిసి సభ్యులు పెండెం రామానంద్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ చరిత్రలో ఎన్నో వ్యాయ ప్రయాసాలు ఒడిదుడుకులను అనుభవిస్తూ నర్సంపేట గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేసి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని అన్నారు. నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండలం అమీనాబాద్ గ్రామ సర్పంచిగా తన రాజకీయ ప్రస్థానాన్ని మొదలుపెట్టి సొసైటి చైర్మన్‌గా ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా సుదీర్ఘకాలం పనిచేసి పిసిసి సభ్యులుగా ఏఐసీసీ సభ్యులుగా పదవులు చేపట్టి నిబద్ధత క్రమశిక్షణ కమిట్మెంట్‌కు మారుపేరుగా నిలిచి కాంగ్రెస్ ఎదుగుదల కోసం జీవితాన్ని దార పోసి పార్టీ కోసం అహర్నిషలు కష్టపడి రాష్ట్ర నాయకుడిగా గుర్తింపు పొంది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి వర్యులు డా.వైయస్ రాజశేఖర్‌రెడ్డి నాయకత్వంలో పనిచేస్తూ వారు చేపట్టిన పాదయాత్రలో చెరుకైన పాత్రపోషించి 2004 శాసన సభ ఎన్నికల్లో కాంప్రెస్, టిఆర్ఎస్ పార్టీల పొత్తులో భాగంగా నర్సంపేట టికెట్ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కంభంపాటి లక్ష్మారెడ్డికి టికెట్ కేటాయించితే కలత చెందకుండా కాంగ్రెస్ పార్టీ క్యాడర్‌ను ఏకతాటిపై నడిపించి లక్ష్మారెడ్డి గెలుపులో కీలక పాత్ర పోషించాడని 2009లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటి చేసి కొద్దిపాటి తేడాతో ఓటమి చెందినప్పటికి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తూ వచ్చారని 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దొంతి మాధవరెడ్డికి టికెట్ కేటాయించకుండా మోసం చేస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల, నియోజకవర్గ ప్రజల బలమైన కోరికతో స్వతంత్ర్య అభ్యర్థిగా భరిలో నిలిచి నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ఏకైక స్వతంత్ర అభ్యర్థిగా ఎమ్మెల్యేగా గెలుపొంది రాష్ట్ర వ్యాప్తంగా దొంతి మాధవరెడ్డి ప్రభంజనం సృష్టించారని ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ గుర్తుపై గెలిచిన ఎమ్మెల్యేతు నీతిమాలిన రాజకీయాలు చేస్తూ పదవుల కోసం జంపు జిలానిలుగా మారి టిఆర్ఎస్ పార్టీలో పిరాయింపులకు పాల్పడుతుంటే అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు స్వతంత్ర ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని టిఆర్ఎస్ పార్టీకి ఆహ్వానించినప్పటికి పదవులు ఇస్తామని కోట్ల రూపాయల కాంట్రాక్టులు ఆఫర్లు చేసిన ఆశపడకుండా కాంగ్రెస్ పార్టీని వీడకుండా మాతృ పార్టీపై ప్రేమతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ సమక్షంలో ఢిల్లీలో చేరి తన రాజకీయ నిబద్ధతను చాటుకోవడం జరిగిందని గుర్తు చేశారు. 2014 నుండి 2018 వరకు ఎమ్మెల్యేగా నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధికి కష్టపడి పని చేస్తూ అప్పటి అధికార పార్టీ ఎన్ని రకాలుగా ఇబ్బందులకు గురి చేసిన నిఖర్సుగా ఎదుర్కొంటూ కాంగ్రెస్ పార్టీని కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చి గొప్ప నాయకుడు దొంతి మాధవరెడ్డి. 2018 ఎన్నికల ముందు టిపిసిసి అధ్యక్షులు కెప్టెన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ప్రజా చైతన్య బస్సు యాత్రలో ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ముందుండి నిర్వహిస్తూ ముందుకు నడపారన్న విషయాన్ని గుర్తు చేశారు. 2018 ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓడిపోయినప్పటికీ నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పార్టీ కోసం నిలబడే వ్యక్తిగా గుర్తింపు పొందిన నాయకుడని దాదాపు నర్సంపేట నియోజకవర్గం ఏర్పడి 45 ఏళ్ల చరిత్రలో చేతి గుర్తుపై గెలిచి చరిత్ర తిరగరాశాడన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అదిష్టానం పార్టీలు పిఠాయింపులు చేసిన వారికి కొత్తగా వివిధ పార్టీల నుండి పదవుల కోసం పార్టీలోకి వచ్చిన వారికి మంత్రి పదవులను ఇవ్వడం వరంగల్ జిల్లా సీనియర్ నాయకుడిగా ఉండి కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో త్యాగులు చేసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని గుర్తించి మంత్రి పదవి ఇవ్వకుండా వరంగల్ ఉమ్మడి జిల్లా అదేవిధంగా నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ క్యాడర్‌ను నిరాశకు గురి చేయడం సరికాదని వారు అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వంలో భర్తీ చేయనున్న మంత్రి పదవుల్లో రాజకీయ నిబద్ధతకు నిర్శనం సీనియార్టీ సమర్థత అధికారంలో ఉన్న లేకపోయినా కార్యకర్తలను పార్టీని కంటికి రెప్పలా కాపాడుకునే ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి మంత్రి పదవిని కట్టబెట్టి కాంగ్రెస్ పార్టీ వీడకుండా టిఆర్ఎస్ పార్టీ ప్రలోభాలకు లొంగకుండా కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన నాటి త్యాగాన్ని గుర్తించి మంత్రి పదవి ఇచ్చి గౌరవించి కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన వారికి న్యాయం జరుగుతుందని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి పనిచేసిన ప్రతి నాయకుడికి న్యాయం చేకూరుతుందనే నమ్మకాన్ని కల్పించడంతో పాటు పార్టీని నమ్ముకొని దశాబ్ద కాలంగా పార్టీ కోసం ప్రజల కోసం నియోజకవర్గ అభివృద్ధి కోసం పనిచేసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి మంత్రి పదవి ఇచ్చి నర్సంపేటకు మంత్రి పదవి వస్తుందని ఎదురు చూస్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు న్యాయం చేయాలని ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జునఖర్గే, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్, తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షినటరాజన్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ విజ్ఞప్తి జరుగుతుందని అన్నారు.

## అయ్యప్ప వాడలో ముందస్తు ఉగాది సంబరాలు

కాటారం, మార్చి 28, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో గల అయ్యప్ప వాడలో శుక్రవారం మహిళలందరూ ముందస్తుగా ఉగాది పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అందరూ సేకరించిన సామాగ్రిని పడకంటి అంజలి ఇంటి వద్ద నుండి శ్రీహర్షిత డిగ్రీ కలశాల వరకు తీసుకు వెళ్లి కళశాలలలో పద్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని తయారు చేసి మహిళంతా భక్తిశ్రద్దలతో పాటలు పాడి, పూజలు నిర్వహించిన అనంతరం ఉగాది పచ్చడి, భక్ష్యాలను అందరూ స్వీకరించడంతో పాటు పంచారు. ఒకరికొకరూ ఉగాది శుభాకాంక్షలను తెలుపుకున్నారు. కార్యక్రమం నిర్వహించిన పడకంటి అంజలికి పలువురు అభినందనలు తెలిపారు. అదేవిధంగా కార్యక్రమంలో పాల్గొన్న వారికి, కార్యక్రమానికి సహకరించిన మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్‌కి, సహకరించిన ప్రతి ఒక్కరికి కార్యక్రమ నిర్వాహకురాలు పడకంటి అంజలి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో అయ్యప్పగుడి అమ్మగారు దండూరి పద్మ, రామగి శ్రీదేవి, లక్కాకుల మాధవి, కుంభం రాజేశ్వరి, పడకంటి అంజలి, కవ్వాల కళ, మొగిలి స్వప్న, సాంబ్రాతి స్వప్న, కలికోట కల్పన, నడిపెల్లి సంధ్య, అయించ లహరి, భీమారపు పద్మ, దారం జ్యోతి, కముటాల రాధ, అందె సంధ్య, సంతోషం సంధ్య, తాటి విజయ, శనిగరం సుజాత, మద్ది సుజాత, మద్ది నీరజ, బీరెల్లి పావని తదితరులు పాల్గొన్నారు.

## లబ్దిదారులకు సక్రమంగా బియ్యం అందేలా చూడాలి

**-కాటారం తహశీల్దార్ ఎ.నాగరాజు**

కాటారం, మార్చి 28, ప్రభాతవార్త

లబ్దిదారులకు సక్రమంగా బియ్యం అందేలా చూడాలని రేషన్ డీలర్‌లను కాటారం తహశీల్దార్ ఎ.నాగరాజు ఆదేశించారు. శుక్రవారం కాటారం మండలకేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో మండలంలోని రేషన్ డీలర్‌లతో ఏర్పాటు చేసిన సమావేశంలో తహశీల్దార్ నాగరాజు తగు సూచనలు చేశారు. ఈసందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం రేషన్ లబ్దిదారులకు సన్నం బియ్యం పంపిణీ చేయాలనే లక్ష్యంతో అందిస్తున్న బియ్యం సరఫరాలో రేషన్ డీలర్లు తగు సూచనలు పాటించాలని తెలిపారు. బియ్యం సరఫరాలో లబ్దిదారులకు సక్రమంగా పంపిణీ చేయడంతో పాటు పారదర్శకత పాటించాలని అన్నారు. డీలర్ల షెడ్యూల్ సమయాల ప్రకారంగా రేషన్ దుకాణాలను నిర్వహించాలని సూచించారు. రేషన్ దుకాణ డీలర్లు తమయొక్క దుకాణంలో గల నమూనాలో నేమ్ బోర్డు, టైంటేబుల్‌ను ఉంచాలని తదితర సూచనలు చేశారు. నాయబ్ తహశీల్దార్ మార్క రామ్మోహన్ గౌడ్, తదితరులున్నారు.

# అంబరాన్ని అంటిన బద్దిపోచమ్మతల్లి జాతర సంబరాలు

**-జాతరలో ప్రభబండ్ల ఆకర్షణ**

**-ఇతర రాష్ట్రాల నుండి సైతం వచ్చిన భక్తులు**

**-బోనాల జాతరలో కిక్కిరిసిన బోల్లోనిపల్లి**



నల్లబెల్లి, మార్చి 28, ప్రభాతవార్త

ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పాల్గుణమాసంలో వచ్చే గురు, శుక్ర, శనివారాల్లో జరిగే బద్దిపోచమ్మ జాతర రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం బోల్లోనిపల్లి శివారు పోచంపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా జరుగుతుందని ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలోని బద్దిపోచమ్మ దేవాలయం ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజరాజేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో ఉండగా మరొకటి నల్లబెల్లి మండలం బోల్లోనిపల్లి గ్రామ శివారు పోచంపల్లి గ్రామంలోని ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పూజలందుకునే బద్దిపోచమ్మ మరొకటి ఈ జాతర ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పాల్గునమాసం త్రయోదశి సాయంత్రం ప్రారంభమై మరుసటి రోజు చతుర్దశినాడు బోనాల సమర్పణతో అంగరంగ వైభవంగా ఈ జాతర కొనసాగుతుంది. ఈ జాతరకు బోల్లవారి ఇంటి ఆడపడుచు కూన ఇంటి పేరుగల దంపతులు ఈ జాతరలోని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ తరుణంలో శుక్రవారం బద్దిపోచమ్మ జాతరకు సుమారు ఐదు వేల మంది భక్తులు చేరుకొని బద్దిపోచమ్మతల్లిని దర్శించుకోవడంతో పాటు బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాలు జాతరలో ఆకర్షణగా నిలిచాయి. వరంగల్ జిల్లా ప్రజలే కాక మహారాష్ట్ర, చత్తీస్‌ఘడ్, కర్ణాటక, మధ్యప్రదేశ్ రాష్ట్రాల ప్రజలు సైతం ఈ అమ్మవారిని దర్శించుకోవడానికి వస్తారు. అమ్మవారికి కోళ్లు, పొటేళ్లను సమర్పించడంతో పాటు రైతులు పండించిన పంట సైతం శక్తికొలది అమ్మవారి ఎదుట దుంచి మోకరిల్లి అమ్మవారిని దర్శించుకుంటారు. ఇలా మూడు రోజులు కొనసాగే జాతరలో చివరి రోజు శనివారం అమ్మవారికి పట్టువస్త్రాలు, అమ్మవారిని శాంతింప చేసేందుకు బెల్లం పానకాన్ని సమర్పించి జాతరను ముగిస్తారు. తిరుగువారం మల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బందుమిత్ర సపరివార సహితంగా దేవాలయం ప్రాంగణం చుట్టు వనభోజనాలకు వెళ్లి రాజకీయాలకు, కులకట్టుబాట్లకు అతీతంగా స్నేహపూర్వక వాతావరణంలో భక్తులు సంతోషంగా ఒకరికొకరు పలకరించుకుంటూ ప్రత్యేక భోజనాలు భుజిస్తారు. ఇలాంటి తంతు ఏ ప్రాంతంలో లేదని అమ్మవారి దీవెనెలతో ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రతి రెండేండ్లకోసారి ఈ బద్దిపోచమ్మ జాతర జరుగుతుందని ఇక్కడి ప్రజల, భక్తుల విశ్వాసం.

**-పోలీసుల భారీ ప్రహారా....**

మండలంలోని బోలోనిపల్లి గ్రామ శివారు పోచంపల్లిలో జరిగే బద్దిపోచమ్మ జాతరలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ అధికారులు భారీ బందోబస్తుతో ప్రహారా నిర్వహించారు. నర్సంపేట గ్రామీణ సీఐ సాయిరమణ, స్థానిక ఎస్ఐ బి.గోవర్ధన్‌తో పాటు పోలీస్ సిబ్బంది జాతరలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాతరలో పోలీస్‌శాఖకు సహకరించాలని భక్తులను కోరారు. మొత్తానికి ప్రశాంతంగా బద్దిపోచమ్మ జాతర భక్తుల కిటకిటల మధ్య బోనాల సమర్పణలతో కొనసాగింది.

## న్యాయం చేయాలని ఎస్సీ కమీషన్‌కు ఫిర్యాదు..!

కాటారం, మార్చి 28, ప్రభాతవార్త



తమకు అన్యాయం జరిగిన విషయంలో న్యాయం చేయాలని జాతీయ ఎస్సీ కమీషన్ డైరెక్టర్ సునీల్ కుమార్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందని బాధితుడు రామిళ్ల రాజబాపు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. కౌలు రైతు ఆత్మహత్య ఎక్స్‌గ్రేషియా చెక్కుల పంపిణీ జాబితాలో జరిగిన అవకతవకలపై జిల్లా కలెక్టర్‌నీ గత వారం ప్రజావాణీలో వివరణ అడుగగా పూర్తి వివరాలు అర్థం అయ్యేవిధంగా వెల్లడించాల్సిన కలెక్టర్ దురుసుగా ప్రవర్తించి అసహనం వ్యక్తం చేసినట్లు తెలిపారు. కాగా ఇట్టి విషయమై సిఎంఆర్ఎఫ్ చెక్కుల విషయంలో, ఎక్స్‌గ్రేషియా ఇప్పించాల్సిన విషయంలో న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు ఇవ్వడం జరిగిందని ప్రకటన ద్వారా తెలిపారు.

# దివ్యాంగులలకు యూనిక్ డిజేబిలిటీ ఐడెంటిటీ (యూడీఐడీ) కార్డులు

## యు డి ఐ డి పైన పవర్ ప్రెసెంటేషన్ తో(యూడీఐడీ) అవగాహన: అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్డిఓ కౌసల్య దేవి

*వరంగల్ కలెక్టరేట్ మార్చ్ 29 ప్రభాతవార్త :*



దివ్యాంగుల గుర్తింపు కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా యూనిక్ డిజేబిలిటీ ఐడెంటిటీ (యూడీఐడీ) కార్డులను జారీ చేస్తోందని. ఈ కార్డులు ఉన్న వారికి మాత్రమే కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తిస్తాయని వరంగల్ అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్డిఓ కౌసల్యాదేవి లు స్పష్టం చేశారు. శుక్రవారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో దివ్యాంగులకు జిల్లా గ్రామీణాభి వృద్ధి సంస్థ వరంగల్ ఆధ్వర్యంలో యూనిక్ డిజేబులిటీ యు డి ఐ డి పైన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణితో పాటు డిఆర్డిఓ కౌసల్యాదేవి ముఖ్య అతిథిగా పాల్గొని పవర్ ప్రజెంటేషన్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ఇప్పటికే సదరం సర్టిఫికెట్ తీసుకున్న వారికి యూడీఐడీ కార్డులను ఆటోమేటిక్ గా జనరేట్ చేసి వారి ఇంటికి పంపిస్తారని వారు పేర్కొన్నారు. కొత్తగా సర్టిఫికెట్ కావాల్సిన వారు సదరం సర్టిఫికెట్ గడువు ముగిసి రెన్యూవల్ చేసుకోవాల్సిన వారు మాత్రం కార్డు కోసం అప్లై చేసుకోవాలని వారు అన్నారు. ఈ యూడీఐడీ కార్డ్ వల్ల దివ్యాంగులకు మరింత ప్రయోజనం కలుగుతుందని, ఆన్లైన్లో అప్లికేషన్ యూడీఐడీ కార్డు కోసం దివ్యాంగులు www.swavlambancard.gov.in వెబ్సైట్లో నేరుగా గానీ, మీ – సేవ ద్వారా గానీ, అప్లై చేసుకోవాలని సూచించారు. గతంలో మాదిరిగానే జిల్లా హాస్పిటల్లో నిర్వహించే మెడికల్ క్యాంపు నకు వారికి నిర్ధారించిన తేదిలో తప్పకుండ హాజరు కావాలని తెలిపారు. అక్కడ వారికి స్లాట్ కేటాయించి మెడికల్ క్యాంప్ ఎప్పుడు ఉంటుందనేది ఫోన్ ద్వారా తెలియజేస్తారని పేర్కొన్నారు. వారు చెప్పిన రోజున క్యాంపు నకు హాజరైతే సంబంధిత డాక్టర్లు వారికి వైద్యపరీక్షలు నిర్వహించి వైకల్యం శాతాన్ని నిర్ధారిస్తారన్నారు. క్యాంపు నకు హాజరు అయ్యేవారు వారికి సంబందిచిన మెడికల్ రిపోర్ట్ లు తీసుకొని రావలెనని సూచించారు. ఆ వివరాలను ఆన్లైన్లో నమోదు చేస్తారని, దాని ప్రకారం యూడీఐడీ కార్డును పోస్టులో ఇంటికే పంపుతారన్నారు. ఈ విధానం వల్ల సదరం సర్టిఫికెట్ల మాదిరిగా రోజుల తరబడి హాస్పిటల్స్ చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదని వెబ్సైట్లో వివరాలు నమోదు చేయగానే ఒ ఈ సదస్సులో డిఆర్డిఓ కౌశల్య దేవి మాట్లాడుతూ... రాష్ట్ర స్థాయిలో ఇప్పటికే సదరం సర్టిఫికెట్ తీసుకున్న వారికి యూడీఐడీ కార్డులను ఆటోమేటిక్ గా జనరేట్ చేసి వారి ఇంటికి పంపిస్తారని వారు పేర్కొన్నారు. కొత్తగా సర్టిఫికెట్ కావాల్సిన వారు, సదరం సర్టిఫికెట్ గడువు ముగిసి రెన్యూవల్ చేసుకోవాల్సిన వారు మాత్రం కార్డు కోసం అప్లై చేసుకోవాలని వారు అన్నారు. ఈ యూడీఐడీ కార్డ్ వల్ల దివ్యాంగులకు మరింత ప్రయోజనం కలుగుతుందని ,ఆన్లైన్లో అప్లికేషన్ యూడీఐడీ కార్డు కోసం దివ్యాంగులు www.swavlambancard.gov.in వెబ్సైట్లో నేరుగా గానీ, మీ – సేవ ద్వారా గానీ అప్లై చేసుకోవాలని సూచించారు. గతంలో మాదిరిగానే జిల్లా హాస్పిటల్లో నిర్వహించే మెడికల్ క్యాంపు నకు వారికి నిర్ధారించిన తేదిలో తప్పకుండ హాజరు కావాలని, అక్కడ వారికి స్లాట్ కేటాయించి మెడికల్ క్యాంప్ ఎప్పుడు ఉంటుందనేది ఫోన్ ద్వారా తెలియజేస్తారని పేర్కొన్నారు. వారు చెప్పిన రోజున క్యాంపు నకు హాజరైతే సంబంధిత డాక్టర్లు వారికి వైద్యపరీక్షలు నిర్వహించి వైకల్యం శాతాన్ని నిర్ధారిస్తారన్నారు. క్యాంపు నకు హాజరు అయ్యేవారు వారికి సంబందిచిన మెడికల్ రిపోర్ట్ లు తీసుకొని రావలెనని సూచించారు. ఆ వివరాలను ఆన్లైన్లో నమోదు చేస్తారని, దాని ప్రకారం యూడీఐడీ కార్డును పోస్టులో ఇంటికే పంపుతారన్నారు. ఈ విధానం వల్ల సదరం సర్టిఫికెట్ల మాదిరిగా రోజుల తరబడి హాస్పిటల్స్ చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదని, వెబ్సైట్లో వివరాలు నమోదు చేయగానే ఒక ఎన్రోల్మెంట్ నంబర్ కేటాయిస్తారని అప్లికేషన్ స్టేటస్ ను ఈ ఎన్ రోల్ మెంట్ నంబర్ పుట్టిన తేదీ ద్వారా తెలుసు కోవచ్చు అన్నారు. కార్డు రాని వారు తమ కార్డు జనరేట్ అయ్యిందా ? లేదా అనేది యూడీఐడీ పోర్టల్లో ఆధార్ నంబర్, మొబైల్ నంబర్ ద్వారా తెలుసు కోవచ్చు అన్నారు. ఒకవేళ కార్డు పోయినట్టయితే యూడీఐడీ పోర్టల్లో పీడబ్ల్యూడీ లాగిన్లోకి వెళ్లి ఖికార్డ్ లాస్ట్ఖి ఆప్షన్ ఎంచుకోవాలని, తర్వాత అందులో వివరాలు నమోదు చేస్తే కొత్త కార్డు ఇంటికి వస్తుందని గతంలో సదరంలో తిరస్కరించిన వారు కూడా యూడీఐడీలో కొత్తగా అప్లై చేసుకోవచ్చన్నారు. 21 రకాల వైకల్యాలకు, వికలాంగుల హక్కుల చట్టం (ది రైట్ ఆఫ్ పర్సన్స్ విత్ డిజేబిలిటీ యాక్ట్) 2016 ప్రకారం కేంద్ర ప్రభుత్వం 21 రకాల వైక్యాలను గుర్తించిందని అన్నారు. ఇప్పటివరకు సదరంలో బ్లైండ్నెస్లో విజన్,లెప్రసీ క్యూర్డ్, హియరింగ్ ఇంపేయిర్మెంట్, లోకోమోటర్ డిజేబిలిటీ, మెంటల్ రిటార్డేషన్, మెంటల్ ఇల్ నెస్కు మాత్రమే సర్టిఫికెట్లు జారీ చేస్తున్నారు. యూడీఐడీలో ఈ ఏడింటితో పాటు మరో 14 రకాలను సైతం చేర్చారు. ఆటిజమ్ స్పెక్ట్రమ్, సెరబ్రల్ పాల్సీ, క్రానిక్ న్యూరోలాజికల్ కండీషన్స్, డ్వార్ఫిజమ్ (మరుగుజ్జు), హీమోఫీలియా, మల్టీపుల్ స్కెరోసిస్, మస్క్యులర్ డిస్ట్రోఫీ, పార్కిన్సన్స్, సికిల్సెల్, స్పెసిఫిక్ లెర్నింగ్ డిజేబిలిటీ, స్పీచ్ అండ్ లాంగ్వేజ్ డిజేబిలిటీ, థలసేమియా, ఆసిడ్ అటాక్ విక్టిమ్స్, మల్టీపుల్ డిజేబిలిటీస్ను సైతం యూడీఐడీలో చేర్చారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన యూడీఐడీ కార్డుల కోసం దివ్యాంగులు మీ–సేవలో అప్లై చేసుకోవాలి. తమ దగ్గర ఉన్న ఫోన్ లో గాని, కంప్యూటర్ లలో నైన www.swavlambancard.gov.in లాగిన్ లో కెళ్ళి తమ పేర్లు నమోదు చేసుకోవాలని అన్నారు. ఇప్పటికే సదరం సర్టిఫికెట్ పొందిన వారికి యూడీఐడీ కార్డు డైరెక్ట్ గా వారు నమోదు చేసుకున్న ఇంటి అడ్రస్ కు పోస్ట్ ద్వారా వస్తుందన్నారు. కొత్తగా సర్టిఫికెట్ కావాల్సిన వారు, గతంలో సదరంలో రిజెక్ట్ అయిన వారితో పాటు సదరం సర్టిఫికెట్ గడువు ముగిసి రెన్యూవల్ కోసం ఎదురుచూస్తున్న వారు మాత్రమే యూడీఐడీ కోసం అప్లై చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి డి.ఎం. హెచ్.వో సాంబశివరావు నర్సంపేట మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ సంబంధిత శాఖల అధికారులతో పాటు వరంగల్ జిల్లా వికలాంగుల కమిటి సభ్యులు తదితరులు హాజరు కావడం జరిగింది.

# వరంగల్ వార్త

## రామప్ప హుండీ లెక్కింపు ఆదాయం రూ.4.47 లక్షలు

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*



మండలంలోని ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం శ్రీ రామలింగేశ్వర దేవస్థానం హుండీలను శుక్రవారం ఉదయం 11గం.లకు లెక్కించినట్లు కార్యనిర్వహణాధికారి తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తులు సమర్పించిన కానుకల హుండీలను విప్పి లెక్కించగా మొత్తం రూ.4,47,784 ఆదాయం వచ్చినట్లు ఈఓ బిల్లా శ్రీనివాస్ తెలిపారు. ఇందులో రూ.4,07,670 నోట్ల ద్వారా, రూ.40,111 నాణెముల రూపంలో వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ హుండీలను జానపద కళాకారుల సంఘం ములుగు జిల్లా అధ్యక్షుడు నిమ్మల రాజు ఆధ్వర్యంలో 30 మంది సభ్యులతో కలిసి లెక్కించారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు నందనం కవిత, ఆలయ అర్చకులు, రెవిన్యూ, పోలీస్ సిబ్బందిలు, జానపద కళాకారుల సంఘం సభ్యులు మరియు భక్తులు ఫాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం.. ఏఐకేఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా..ఊట్కూరు రాములు

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*



మండల కేంద్రములో విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూనిజామబాద్ లో జరిగిన. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర మహాసభలలో మూడు రోజులపాటు జరిగాయి హన్మకొండ జిల్లాకు చెందిన.. గోపాల్పూర్ గ్రామ నివాసి... జిల్లా రైతు సంఘం సంఘంలో ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నికవ్వడం ఈ ప్రాంతంలో ఈ జిల్లాలో రైతు సమస్యలప పై పెద్దల ఆశీస్సులు .సలహాలు తీసుకొని అభివృద్ధికి బాటలు వేసి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగావార అన్నారు... ఈ కార్యక్రమములో కరే లక్ష్మణ్ కామెర వెంకటరమణ మర్రి శ్రీనివాస్ నిమ్మల మనోహర్ తండ ముండయ్య శనిగరపు రాజ్ కుమార్ సుర మొగిలి పెండ్యాల ఐలయ్య వేముల కుమారస్వామి పెన్ రెడ్డి మోహన్ రెడ్డి రామస్వామి ఎడ్ల చిరంజీవి బొంత మల్లయ్య ఇంజాల పోశయ్య పొన్నగంటి అశోక్ రావు గొట్టేముక్కుల మనోహర్ రావు మరి పెల్లి తిరుమల గడ్డం లలిత అంబాల స్వామి పట్నం గడ్డం రాజనర్సి తదితరులు ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేశారు..

## లారీ ఢీకొని మహిళ మృతి

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండలములోని శాంతినగర్ హైవే రోడ్లో జరిగిన ఘటన చూపరులకు తీవ్ర మనస్తాపానికి గురిచేసింది వివరాలకు వెళితే. శంకర పట్నంములోని గ్రోమర్ కంపని యాజమాన్యం ఆదేశాలమేరకు రైతులతో మాట్లాడి ఉద్యోగ రీత్యా పనిముగించుకొని వస్తున్న క్రమములో ఎల్కతుర్తి మండలం శాంతినగర్ హైవే రోడ్డులో కరీంనగర్ నుండి విజయవాడకు వెలుచున్న లారీ న.జి జే 06బి టీ 8139అశోక లిలాండ్ స్కూటీ న్నన. టి ఎస్ 03ఎఫ్ ఎఫ్ 2814 సుజికి పై వెలుచున్నా కీర్తి స్కుటిని వెనుక నుండి ఢీకొట్టగా యువతికి తీవ్ర గాయాలు కాగా స్థానికులు ప్రవేట్ హాస్పటల్ తరల్నిచ్చగా వైద్యపరీక్షలు చేస్తున్న క్రమములో మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. బాధితురాలు కీర్తి తండ్రి రాజు స్థానిక పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నారు..

## మద్యం సేవించి వాహనం నడిపితే జైలుకే

### వరంగల్ ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ

*వరంగల్ క్రైమ్, ప్రభాత వార్త*



మద్యం సేవించి వాహనం నడిపితే జైలు జీవితం తప్పదని వరంగల్ ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ వాహనదారులను హెచ్చరించారు. ట్రై సిటీ పరిధిలో ట్రాఫిక్ పోలీసులు చేపట్టిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి వాహనం నడిపి పోలీసులకు చిక్కిన ఇద్దరికి కోర్టు రెండు రోజులు జైలు శిక్ష విధించగా మరొకరికి ఒకరోజు సామాజిక సేవ చేయాల్సిందిగా ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. అలాగే వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వరంగల్, హన్మకొండ, కాజీపేట ట్రాఫిక్ పోలీసులు నిన్నటి రోజున చేపట్టిన డ్రంక్ డ్రైవ్ తనిఖీల్లో మొత్తం 51 కేసులు నమోదు కాగా, పట్టుబడిన కేసుల్లో మొత్తం 64వేల 800 రూపాయలు జరిమానా చెల్లించినట్లుగా ఏసీపీ తెలిపారు. ఎవరైనా వాహన దారుడు ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని, అలాగే మైనర్లకు వాహనం నడిపి పోలీసులకు చిక్కితే వాహనాన్ని సీజ్ చేయడంతో పాటు వాహనం అందజేసిన వారిపై కూడా కేసు నమోదు చేయబడుతుందని ఏసీపీ హెచ్చరించారు.

## ఇఫ్తార్ విందులో పాలుగొన్న పీసీసీ మెంబర్ అశోక్ రెడ్డి

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*



ఎల్కతుర్తి మండలం లోని వివిధ గ్రామాలలో ని ముస్లిం సోదరులకు స్థానిక గార్డెన్ లో ఇఫ్తార్ విందుకు హాజరైన పిసిసి నెంబర్ అశోక్ రెడ్డి తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు గోలి రాజేశ్వరరావు లు కలిసి ముస్లిం సోదరులకు ఇచ్చిన ఇఫ్తార్ విందుకు హాజరై సోదర భావాన్ని చాటుకున్నారు ఈ సందర్భంగా అశోక్ రెడ్డి మాట్లాడుతూ కులాలకు అతీతంగా ఉండే రంజాన్ మాసం సందర్భంగా ముస్లింలందరూ అన్నదమ్ముల వలే కలిసిమెలిసి ఉంటారని వారి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందులో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నామని వారన్నారు ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు మాజీ కో ఆప్షన్ సభ్యులు కమ్రుద్దీన్ అక్తార్ అలీ ఎండి సలీం ఎండి రఫీ యాకు పాషా మొదలగు మత పెద్దలతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు. అంబాల స్వామి కోరే పున్నం న్నచదర్ పెండ్యాల .తిరుపతి కడారీ సురేందర్. తదితరులు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు..

# జనగామ వార్త



# మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

**- ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

*రఘునాథపల్లి, మార్చి28 ప్రభాతవార్త:*

ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకలుగా నిలుస్తాయని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని శుక్రవారం కెఎన్ఎన్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసినితో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మత సామరస్యానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకొనే గొప్ప పండుగ రంజాన్ పండుగ అని తెలిపారు. ఆర్థిక, రాజకీయ, సామజిక, విద్యాపరంగా వెనుకబడిన వారిని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. మైనారిటీ కార్పొరేషన్ ద్వారా అభివృద్ధి కార్యక్రమాలతో పాటు గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసి నాణ్యమైన భోజన వసతులతో కూడిన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో మైనారిటీ వెల్ఫేర్‌కు రూ.4వేల కోట్లు, రాజీవ్ యువ వికాసానికి రూ.6వేల కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇఫ్తార్ విందులకు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ముస్లింలు భక్తిశ్రద్ధలతో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతూ రంజాన్ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, ఎసిపి భీం శర్మ, సీఐ ఎడవల్లి శ్రీనివాస్ రెడ్డి, రఘునాథపల్లి లింగాలగణపురం తహసిల్దార్‌లు ఎండి మోసిన్, పోతిరెడ్డి రవీందర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరి శివకుమార్, డిప్యూటీ తహసిల్దార్ శంకర్, ఆర్ఐ శరత్చంద్ర, మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, మేకల నరేందర్, గాదె మహేందర్ రెడ్డి, కావటి భాస్కర్ యాదవ్, ఎండి బాష్మియా, తోటకూరి రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## త్రైతశకం యుగాది క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

*జనగామ టౌన్, మార్చి 28 ప్రభాతవార్త :*



శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులస్వామి వారి ఆశిస్సులతో త్రైత సిద్ధాంతం వారి ఆధ్వర్యంలో వెలువడ్డ యుగాది క్యాలెండర్‌ను జనగామ జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. సంవత్సరం మొదలు యుగాది నుండే మొదలు అవుతుందని, యుగాది నుండే మొదలయ్యే శ్రీ విశ్వావాసు నామ సంవత్సరం తెలుగు క్యాలెండర్ ను ప్రతీఒక్కరు ఇంటిలో వుంచుకోవాలి అని కోరారు. ఈ కాలసూచికలో ఇంకా చాలా విశేషాల్లో భాగంగా దేవాలయం సంప్రదాయాల్లో ఆత్మజ్ఞానం, తెలుగు పండుగల విశిష్టత, తెలుగు నెలల విశిష్టత, త్రైత సిద్ధాంత భగవద్గీత శ్లోకముల సారముతోపాటు ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలు ఉన్న భగవద్గీత యొక్క సారాంశం ఇందులో పొందుపరిచి స్వామివారు రచించడం జరిగిందన్నారు. తెలుగు నెలలు అనుసరించుటకు వీలుగా తెలుగు తిథులతో ఆంగ్ల తేదీలను పొందుపరచి తయారు చేసిన ఇటువంటి గొప్ప కాలసూచికను అందించడం ప్రజలందరూ హర్షించదగ్గ విశేషం అన్నారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక జనగామ కమిటీ సభ్యులు ఉపేందర్, మాజీ కౌన్సిలర్లు నాగరాజు, దయాకర్, సమ్మద్, సందీప్, దేవునూరు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా కొనసాగుతున్న పదవ తరగతి పరీక్షలు

**- జిల్లా వ్యాప్తంగా 99.92శాతం హాజరు**

**- జిల్లా విద్యాశాఖ అధికారి యం.రమేష్**

*జనగామటౌన్, మార్చి 28 ప్రభాతవార్త :*



జిల్లా వ్యాప్తంగా ఐదవరోజు శుక్రవారం పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నాయని జిల్లా విద్యాశాఖ అధికారి యం.రమేష్ తెలిపారు. జిల్లా మొత్తం 41పరీక్షా కేంద్రాలలో జరిగిన గణితం పరీక్షలో జిల్లాలో రెగ్యులర్ విద్యార్థులు మొత్తం 6238మంది విద్యార్థులకు గాను ఐదుగురు విద్యార్థులు గైర్హాజరు కాగా, 6233మంది (99.92శాతం) విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. పరీక్షాకేంద్రాలను జిల్లా విద్యాశాఖ అధికారి యం.రమేష్, జనగామ ప్రభుత్వ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ టి.రవికుమార్ నిడిగొండ పరీక్షాకేంద్రాన్ని సందర్శించినట్లు తెలిపారు. అలాగే ప్రత్యేక తనిఖీ బృందాలు 11 పరీక్షాకేంద్రాలను పరిశీలించినట్లు తెలియచేశారు. కాగా, నేడు జరిగిన పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు డీఈవో రమేష్ తెలిపారు.

## శ్రీఉమామహేశ్వర దేవాలయంలో పారాయణం

*జనగామ కల్చరల్, మార్చి 28 ప్రభాతవార్త :*

జనగామ భక్త బృందంవారిచే మాస శివరాత్రి సందర్భంగా జనగామ పట్టణంలోని శ్రీఉమామహేశ్వర దేవాలయంలో శివానంద లహరి పారాయణం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా అష్టైశ్వర్యంతో, ఆయురారోగ్యంతో అందరూ భాగుండాలని, ప్రతీనెలలో వచ్చే ప్రతీపౌర్ణమి, అమావాస్య, మాస శివరాత్రి రోజున జనగామలోని ఏదైనా గుడిలో ఇలాంటి శివానందలహరి పారాయణం మహిళలచే నిర్వహించడం జరుగుతుందన్నారు. దేవాలయ అర్చకులు గంగు సాంబమూర్తి,రామిని అనురాధ, శారద, కల్పన, మాధవి, వినోద, వాణి, నీరజ, మల్లీశ్వరి, వనజ, లక్ష్మి, శారద. మాశెట్టి ఉమా పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠినచర్యలు

*బచ్చన్నపేట, మార్చి 28 ప్రభాతవార్త :*



ఆఖరిసారిగా చెబుతున్నా.. మీరు ఇకనుండి ఇసుక అక్రమ రవాణాను మానుకోవాలని, మొండిగా ముందుకు పోతా అంటే మాత్రం చట్టపరిధిలో మేమే మిమ్మల్ని మారుస్తాంమని, కఠినంగా శిక్షిస్తామని ఇసుక మాఫియాకు ఎస్ఐ ఎస్.కె హమీద్ ఫైనల్ వార్నింగ్ ఇచ్చారు. ఇసుకాసురూలపై కఠినంగా వ్యవహారించాలని, కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే ప్రభుత్వ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హమీద్ హెచ్చరించారు. మండలంలో ఎవరైనా ఎక్కడైనా ఇసుకను అక్రమంగా తరలించినా, అధిక ధరలకు విక్రయించినా అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసు వారి సూచనలకు విరుద్ధంగా ఎవరైనా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇతరులు ఎవరైనా తాము ఇసుక సబ్ కాంట్రాక్టర్స్ అని, ఇతర పేర్లతో ఎటువంటి లావాదేవీలు జరిపినా అటువంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ ఎస్కె.హమీద్ హెచ్చరించారు. మండలంలోని సదాశివపేట సమీపంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న పంబాల నాగరాజు ఇసుక ట్రాక్టర్ను పట్టుకొని కేసు నమోదు చేశారు.

## యుగాది తెలుగు క్యాలెండర్ ఆవిష్కరణ

*బచ్చన్నపేట, మార్చి 28 ప్రభాతవార్త :*



శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామి వారి ఆశిస్సులతో త్రైతసిద్ధాంతం వారి ఆధ్వర్యంలో వెలువడ్డ త్రైత శకం 47యుగాది క్యాలెండర్‌ను బచ్చన్నపేట మండల కేంద్రంలో ఎస్ఐ ఎస్.కె. హమీద్, డిప్యుటీ తహసీల్దార్ ఫన్నీ కిషోర్, కానిస్టేబుల్ రాఖేష్, నర్సిరెడ్డి తదితరులు ఆవిష్కరించారు. సంవత్సరం మొదలు యుగాది నుండే మొదలు అవుతుందని, యుగాది నుండే మొదలు అయ్యే శ్రీ విశ్వావసు నామ సంవత్సరం తెలుగు క్యాలెండర్‌ను ప్రతీఒక్కరు ఇంటిలో ఉంచుకోవాలని కోరారు. ఈ కాలసూచికలో ఇంకా చాలా విశేషాల్లో భాగంగా దేవాలయం సంప్రదాయాల్లో ఆత్మజ్ఞానం, తెలుగు పండుగల విశిష్టత, తెలుగు నెలల విశిష్టత, త్రైత సిద్ధాంత భగవద్గీత శ్లోకముల సారముతోపాటు ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలు ఉన్న భగవద్గీత యొక్క సారాంశం ఇందులో పొందుపరిచి స్వామివారు రచించడం జరిగిందన్నారు. తెలుగు నెలలు అనుసరించుటకు వీలుగా తెలుగు తిథులతో ఆంగ్ల తేదీలను పొందుపరచి తయారు చేసిన ఇటువంటి గొప్ప కాలసూచికను అందించడం ప్రజలందరూ హర్షించదగ్గ విశేషం అన్నారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోధసేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక జనగామ కమిటీ సభ్యుడు కొన్నె ఉపేందర్, అల్వాలరాజు పాల్గొన్నారు.

## వీరహనుమాన్ విజయ యాత్ర కరపత్ర ఆవిష్కరణ

*జనగామ కల్చరల్, మార్చి 28 ప్రభాతవార్త :*



జిల్లా కేంద్రంలోని ధర్మశాలలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో వీర హనుమాన్ విజయయాత్ర సన్నాహక సమావేశం శుక్రవారం నిర్వహించారు. 12 ఏప్రిల్, 2025, శనివారం రోజున హనుమాన్ విజయోత్సవము పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని పాతబీట్ బజార్ నుండి బస్టాండ్ వరకు వీర హనుమాన్ విజయ యాత్ర అత్యంత వైభవోపేతంగా నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన కార్యక్రమాల స్వరూపాన్ని వివిధ హిందూ సంస్థాలు, కుల సంఘాలు, మేధావుల సమక్షంలో నిర్ణయాలను తీసుకున్నారు. జిల్లా అధ్యక్షులు మంచాల రవీందర్ మాట్లాడుతూ ఈ శోభాయాత్రలో హిందువులు భారీ సంఖ్యలో పాల్గొని వీర హనుమాన్ అనుగ్రహాన్ని పొందాలని, ధర్మ దీక్ష బద్ధులమై హనుమత్ కార్యాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మోహనకృష్ణ భార్గవ, కోశాధికారి రంగ నర్సింహ్మారావు, ఉపాధ్యక్షులు బాలనారాయణ, నగర ప్రముఖ్ అంబటి బాలరాజు, భజరంగ్ దళ్ ప్రముఖ్ అర్జున్, పవన్ శర్మ, సోమి రెడ్డి, నరహరి, బైరినాథ్, కృష్ణ, క్రాంతి కుమార్, కృష్ణమూర్తి, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ మతసామరస్యానికి ప్రతీక

**- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి**

*జనగామ టౌన్, మార్చి 28 ప్రభాతవార్త :*



జనగామ నియోజక వర్గ స్థాయి లో ప్రభుత్వం ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందురంజాన్ మాసాన్ని పురస్కరించుకుని జనగామ నియోజక వర్గ స్థాయిలో శుక్రవారం సాయంత్రం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా జనగామ శాసన సభ్యులు పల్లా రాజేశ్వర రెడ్డి, ఆర్డీఓ గోపీరామ్ తో కలిసి ఇఫ్తార్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు నియమనిష్టలతో ఉపవాస దీక్షలు, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారని, వారి ప్రార్థనలు ఫలించి జిల్లా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఆర్డీఓ గోపిరామ్ మాట్లాడుతూ. అన్ని మతాలకు ప్రభుత్వం సమ ప్రాధాన్యతను ఇస్తూ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. అందులో భాగంగానే రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరుల కోసం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశామని అన్నారు. అనంతరం రంజాన్ మాసం పవిత్రతఖి ప్రాశస్తం గురించి ముస్లిం మత పెద్దలు వివరించారు. ఇఫ్తార్ విందులో అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలు ఇవ్వాలి

**-ఎంసిపిఐయు**

**జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**

*నర్సంపేట, మార్చి 28, ప్రభాతవార్త*

ఎన్నికల ముందు పేదలకు ఇచ్చిన వాగ్ధానాలను అమలు చేసి గుడిసె వాసులకు పట్టాలు కాలనీలో కనీస సౌకర్యాలు కల్పించాలని ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఎంఎస్‌పి, డిబిఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో నర్సంపేట పాత తహసీల్దార్ కార్యాలయం వద్ద గుడిసెవాసులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు నాలుగవ రోజు చేరుకున్న సందర్భంగా దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలో నిలువ నీడలేని వందలాది మంది పేదలు ప్రభుత్వ స్థలాలను గుర్తించి నివాసాలు ఏర్పరచుకొని అనేక సంవత్సరాలు గడుస్తున్నా కరెంటు మంచినీళుంల రోడ్లు డ్రైనేజీ తదితర సౌకర్యాలు



కల్పించకపోవడం అన్యాయం అన్నారు. గత ఎన్నికల సందర్భంగా పేదల స్వాధీనంలో ఉన్న ప్రభుత్వ భూములను క్రమబద్ధీకరించి ఇండ్లు నిర్మించి ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 16నెలలు కావస్తున్న ఆచరణకు నోచుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. మరోవైపు ప్రభుత్వ భూములను కబ్జా చేసి తమ ఇష్టానుసారంగా క్రయవిక్రయాలు చేస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా అండగా నిలవడం ఆందోళన కలిగిస్తుంది అన్నారు. పట్టణ శివారులో గత నాలుగు సంవత్సరాల క్రితం ఏర్పడిన అంబేద్కర్ నగర్ కాలనీవాసులకు తక్షణమే ఇంటి నెంబర్లు కేటాయించి కరెంటు వీధిలైట్లు త్రాగునీటి సౌకర్యం రోడ్లు ఏర్పాటు చేయాలని డిమండ్ చేశారు. ఈ దీక్షా శిబిరానికి ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షుడు దళిత రత్న కల్లేపల్లి ప్రణయ్‌దీప్, ప్రజా దండోరా వ్యవస్థాపకులు అందే రవి మాదిగ నాయకత్వం వహించంగా ఈ దీక్షలలో పేదలు జిల్లా కలెక్టర్ శారదాదేవి ఫోటోతో కూడిన ప్లేకార్ట్స్ ప్రదర్శించడం ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ(యు) డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, దీక్షలో కూర్చున్న ప్రతినిధులు మాలతి, లత, రవి, విమల, విజయ, సమ్మక్క, సరస్వతి, సుధారాణి, స్వరూప, నిర్మల, వనజ, రామకృష్ణ, నాగలక్ష్మి, రాజు, రాజమణి, చక్రపాణి, వేణు, సుధాకర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

## వ్యవసాయ మార్కెట్‌కు నాలుగు రోజులు సెలవులు

*నర్సంపేట, మార్చి 28, ప్రభాతవార్త*

వ్యవసాయ మార్కెట్ కార్యాలయానికి నాలుగు రోజుల సెలవులను ప్రకటించినట్లు మార్కెట్ చైర్మన్ ఒక ప్రకటనలో తెలిపారు. 29-03-25 అమావాస్య సందర్భంగా 30న ఉగాధి, 31వ తేదిన రంజాన్, 01న మంగళవారం సందర్భంగా మార్కెట్ సేవలు నిలిపివేయబడుతాయని దీనిని గమణించి రైతు సోదారులు మార్కెట్‌కు తిరిగి 02-04-2025వ తేది బుదవారం నుండి మార్కెట్ యదాతతంగా నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

## జల్లి హైస్కూల్‌లో ఎక్తా భారత్ శ్రేష్ట భారత్

*చెన్నారావుపేట, మార్చి 28, ప్రభాతవార్త*




మండలంలోని జల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఎక్తాభారత్ శ్రేష్ట భారత్ కార్యక్రమం నిర్వహించారు. మండల విద్యాశాఖాధికారి బైరి సరళ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏకత్వంలో భిన్నత్వం మనదేశంలోనే సాధ్యమైందన్నారు. అంతేగాక ఆచార సాంప్రదాయాలు కాపాడుకుంటూ ఐక్యతను చాటుకుంటామన్నారు. విద్యార్థులు సైతం పాఠశాల స్థాయి నుండే ఐక్యతను చాటుకొని దేశ సాంప్రదాయాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేశ్వరచారి, జగన్మోహన్, వెంకటేశ్వరరావు, సరిత, శైలజ, అశోక్, బిక్షపతి, సుభాష్, సిఆర్‌పి శిల్ప తదితరులు పాల్గొన్నారు.

## బద్దిపోచమ్మ దీవెనెలు అందరిపై ఉండాలి

*నల్లబెల్లి, మార్చి 28, ప్రభాతవార్త*



ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే మండలంలోని బోల్లోనిపల్లి, పోచంపల్లి బద్దిపోచమ్మ జాతరలోని బద్దిపోచమ్మ తల్లి దీవెనులు అందరిపై ఉండటంతో పాటు పాడి పంటలను సమృద్ధిగా పెరిగేలా చూడాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని బోల్లోనిపల్లి గ్రామంలో జరుగుతున్న బద్దిపోచమ్మ జాతరకు శుక్రవారం చేరుకున్న పెద్ది సుదర్శన్‌రెడ్డి కొద్ది సేపు ప్రభబండ్లను నడిపారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ కమిటీ సభ్యులు, పూజారులు, పెద్దికి ఘనస్వాగతం పలికి అమ్మవారిని దర్శించుకునేలా చేసి శాలువా కప్పి సన్మానించారు. వీరివెంట బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి, నాయకులు ఊద్గుల ప్రవీణ్, రాజారాం, దేవేందర్, సారయ్య, తిప్పని రవీందర్, బొట్ల పవన్, అమరేందర్, రమేష్, తిరుపతి, రమేష్ తదితరులు ఉన్నారు.

**-పోచమ్మతల్లికి బోనాన్ని సమర్పించిన జడ్పిఫ్లోర్‌లీడర్ స్వప్న....**

మండలంలోని బోల్లోనిపల్లి గ్రామ సమీపంలోని పోచంపల్లి గ్రామంలో ప్రతి రెండేళ్లకోసారి జరిగే బద్దిపోచమ్మ తల్లి జాతరలో నల్లబెల్లి మాజీ జడ్పిటిసి జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్‌రెడ్డి అమ్మవారికి ప్రత్యేక భోనాన్ని సమర్పించారు. తాను తలపై పెట్టుకున్న బోనంతో బయల్దేరడంతో ఆమె వెంట మహిళలు సైతం బోనాలు ఎత్తుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## పల్లా రాజేశ్వర్‌రెడ్డిని కలిసిన బిఆర్‌టియు నాయకులు

*నర్సంపేట, మార్చి 28, ప్రభాతవార్త*



హైదరాబాద్ తెలంగాణల భవన్‌లో జరిగిన బీఆర్‌టియు రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో బిఆర్‌టియు రాష్ట్ర గైడ్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని మాజీ మంత్రి తెలంగాణ భవన్ ఇంచార్జి రావుల చంద్రశేఖర్‌రెడ్డితో అంగన్‌వాడి యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్లా భారతి బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, హమాలీ యూనియర్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారయాణ, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్, ఆశా కార్యకర్తల సంఘం జిల్లా అధ్యక్షురాలు కే.లతిత, పాల్గొని కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యక్రమాలకు సమాలోచనలు చేశారు.

## మూడనమ్మకాలను నమ్మి మోసపోవద్దు

*దుగ్గొండి, మార్చి 28, ప్రభాతవార్త*



గ్రామీణ ప్రాంత ప్రజలు మూడనమ్మకాలను నమ్మి మోసపోవద్దని స్థానిక ఎస్ఐ నీలోజు వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని మందపల్లి గ్రామంలో శుక్రవారం వరంగల్ పోలీస్ కమీషనర్ సన్‌ప్రీత్ ఆదేశాల మేరకు ఈస్ట్‌జోన్ డీసీపీ అంఖిత్‌కుమార్, నర్సంపేట ఏసిపి కిరణ్‌కుమార్, దుగ్గొండి సిఐ సాయిరమణ ఆధ్వర్యంలో దుగ్గొండి పోలీస్టేషన్ పరిధిలో పోలీస్‌కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని యువకులు గంజాయి, డ్రక్స్, గుట్కా మత్తుపదార్థాల భారిన పడవద్దన్నారు. గంజాయి అమ్మిన సేవించిన 8712584473 మొబైల్ నెంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. వయసు నిండిన చిన్నపిల్లలకు వివాహాలు చేస్తే అనారోగ్య భారిన పడుతారన్నారు. ద్విచక్ర వాహనదారులు మధ్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. బాలకార్మికులను పనులో పెట్టుకుంటే షాపు యజమానులపై చర్యలు తీసుకుంటామన్నారు. ముసలి తల్లిదండ్రులను మంచిగా చేసుకోవాలన్నారు. సామాజిక అంశాలపై పాటల ద్వారా వివరించారు. సైబర్ క్రైమ్, బెట్టింగ్ యాప్‌లపై నాటిక ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ నాగమణి, పోలీసులు విలియం, రత్నయ్య, శ్రీనివాస్, విక్రమ్, రాజు, చిరంజీవి పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ మృతిపట్ల సంతాపం

*దుగ్గొండి, మార్చి 28, ప్రభాతవార్త*

మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గంగాడి చంద్రారెడ్డి అనారోగ్యంతో మృతిచెందారు. శుక్రవారం ప్రార్థీవ దేహానికి పలువురు మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలు పూలమాల వేసి నివాళ్లర్పించి సంతాపం తెలిపారు. మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో మాజీ సర్పంచ్‌లు అక్కపెల్లి సుధాకర్, అజ్మీర మంజునాయక్, నరహరి రమాదేవి భాస్కర్‌రెడ్డి, మోడెం విద్యాసాగర్, మాజీ ఎంపిటిసిలు కొక్కుల విజయమొగిళి, రడం రమేష్, మోడెం మల్లేషం, మాలోతు చంద్రునాయక్, నాయకులు దొనపాటి జనార్ధన్‌రెడ్డి, సోమ భాస్కర్, తోటకూరి రాజు, గొల్లన ఐలయ్య, శివరాత్రి కుమార్, బొనగాని ఆగయ్య దండు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



## అటు గుంతల పూడ్చివేత... ఇటు చెట్ల తొలగింపు

**-వార్త కథనానికి స్పందన**

*చెన్నారావుపేట, మార్చి 28, ప్రభాతవార్త*

పలు గ్రామాల్లో సంబంధిత శాఖ అధికారులు గుంతల పూడ్చివేత చెట్ల తొలగింపు కార్యక్రమం చేపట్టారు. మండలంలోని పాపయ్యపేట బీసీకాలనిలో వాటర్ ట్యాంక్ వద్ద పాములు, భయాందోళనలో కాలనివాసులు, అంటూ ఒక కథనం, ఎల్లాయిగూడెం గ్రామ సమీపంలో జెసిబితో పనులు దెబ్బతిన్న బీటి రోడ్డు అంటూ వార్త దినపత్రికలో శుక్రవారం రెండు ప్రత్యేక కథనాలు వెలువడ్డాయి. ఇందుకు సంబంధిత అధికారుల యంత్రాంగం అప్రమత్తమయ్యారు. ఈ మేరకు పాపయ్యపేట పంచాయతీ కార్యదర్శి రాజు బీసీకాలని వాటర్ ట్యాంక్ వద్ద నివారణ చర్యలు చేపట్టారు. సిబ్బంది, కూలీలతో ముళ్ల చెట్లు పిచ్చి మొక్కలను తొలగించే పనులు చేపట్టారు. ట్యాంక్ పరిసర ప్రాంతాలను శుభ్రం చేయించారు. కాగా ట్యాంక్ వద్ద నివారణ చర్యలు తీసుకోవడం పట్ల కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు. అలాగే మొక్కలు తీసేందుకు జేసిబితో గుంతలు తీయడంతో రోడ్డు దెబ్బతినడం వల్ల వార్త కథనంతో సంబంధిత ఫారెస్టు అధికారులు వెంటనే స్పందించి అక్కడికి చేరుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా తీసినటువంటి గుంతలను తిరిగి పూడ్చివేసి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చేశారు. దీంతో ఆ ప్రాంత వాసులు హర్షం వ్యక్తం చేశారు.



# నాయి బ్రాహ్మణల నిరసన దీక్ష కు కురుమ సంఘం మద్దతు!!

## నాయి బ్రాహ్మణుల భారీ బైక్ ర్యాలీ..



*భూపాలపల్లి రూరల్, మార్చి 28, ప్రభాతవార్త :*

జిల్లా కేంద్రంలో నాయి బ్రాహ్మణ సంఘం పట్టణ అధ్యక్షులు పందిళ్ళ రమేష్ , జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసు రాజశేఖర్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో శుక్రవారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించి దీక్ష కేంద్రానికి చేరుకున్నారు, నిరాహార దీక్ష కు కురుమ సంఘం మద్దతు ఇచ్చి సంగిభావం తెలిపారు. కురుమ సంఘం నాయకులు మాట్లాడుతూ.... భూపాలపల్లి పట్టణం లోని మంజుర్ నగర్ లో కార్పొరేట్ సెలూన్ ను ఏర్పాటు చేయకుండా రద్దు చేయాలనీ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని కుల వృత్తులకు అన్ని విధాలుగా ఆదుకుంటామని చెప్పి ఈ రోజు కార్పొరేట్ వ్యవస్థ తీసుక వచ్చి నాయి బ్రాహ్మణల కులస్థుల జీవన ఉపాధికి గండి కొట్టుతే ఊరుకునేదే లేదు. ప్రభుత్వం దిగిరక పోతే అన్ని కుల సంఘలం కలిసి ఇంకా పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. కురుమ సంఘం రాష్ట్ర నాయకులు బుర్రి కుమారస్వామి కురుమ , అర్బన్ అధ్యక్షుడు కోరె కుమారస్వామి కురుమ, జిల్లా నాయకులు కోరె సుధాకర్ కురుమ ,కంచు రాజేందర్ కురుమ, కంచు రాజయ్య కురుమ, ఎగ్గడి కుమార్ కురుమ, తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ వార్త

## పదవి విరమణ పొందిన కార్మికులకు ఏరియర్స్ చెల్లింపు

*కోల్ బెల్ట్, మార్చి 28, ప్రభాతవార్త*



భారతీయ మజ్దూర్ సంఘ్ బిఎంఎస్ జాతీయ నాయకులు, బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్, జాతీయ సేఫ్టీ కమిటీ సభ్యులు కొత్త కాపు లక్ష్మారెడ్డి సారధ్యంలో పదవీ విరమణ పొందిన కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు ఫలుదపాలుగా బొగ్గు గనుల శాఖ మాత్యులు గంగారపు కిషన్ రెడ్డి తో సుదీర్ఘంగా చర్చించి,కోల్ ఇండియా చైర్మన్ తో అనేక సందర్భాలలో కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ట్రస్టీ బోర్డ్ సమావేశం, అపెక్స్ కమిటీ, జాతీయ సేఫ్టీ కమిటీ, మాట్లాడి కోల్ ఇండియా యాజమాన్యంతో చర్చించి పదవి విరమణ పొందిన కార్మికులకు, ఎన్ సి డబ్ల్యూ ఏ 11వ వేజ్ బోర్డులో పెరిగిన పెన్షన్, ఏరియర్స్ చెల్లించాలని చేసిన డిమాండ్ మేరకు సింగరేణి వ్యాప్తంగా పనిచేసే పదవి విరమణ పొందిన కార్మికుల సమస్యల పరిష్కారానికి సింగరేణి పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ బిఎంఎస్ ఎల్లవేళలా నిరంతరం సమస్యల సాధన కొరకు కృషి చేస్తుందని తెలిపినారు బి ఎం ఎస్ కృషిని పదవి విరమణ పొందిన కార్మికులు గమనించాలని అధ్యక్షులు పులి రాజారెడ్డి, ప్రధాన కార్యదర్శి మండ రమాకాంత్ తెలిపారు.

## రేషన్ కార్డులను వెంటనే మంజూరు చేయాలి

*భూపాలపల్లి రూరల్, మార్చి 28, ప్రభాతవార్త :*



భూపాలపల్లి పట్టణ కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని పెద్ద ఎత్తున తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందని వెంటనే రేషన్ కార్డులను మంజూరు చేసి రాజీవ్ యువ వికాసం పథకాన్ని యాదవిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. సర్వే నెంబర్ 280లో పేదలు గుడిసెలు వేసుకొని భూపోరాటం చేస్తూ మూడు సంవత్సరాలు అవుతున్నప్పటికీ కూడా ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. భగత్ సింగ్ కాలనీ వాసులకు ఇంటి నెంబర్లను మంజూరు చేయాలని, మిషన్ భగీరథ ద్వారా గుడిసె వాసులకు మంచినీటి వసతులు కల్పించాలని, రోడ్లు డ్రైనేజీ మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు రెండు సంవత్సరాలు అవుతున్నప్పటికీ వృద్ధాప్య వితంతువు ఒంటరి మహిళ పింఛన్లు ఇవ్వడంలో పూర్తిగా విఫలం చెందిందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీ హామీల పథకాన్ని వెంటనే అమలు చేయాలని ప్రవీణ్ కోరారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని భూపాలపల్లి తహసిల్దార్ కి వినతి పత్రాన్ని సమర్పించారు. సుమారు 300 మంది ధర్నాలో పాల్గొన్నరని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నేరెళ్ల జోసెఫ్, గడ్డం సింహాద్రి, ఎండి యాకుబ్ పాషా, పీక రవి, గోనెల తిరుపతి, దొంతరబోయిన అజయ్,బౌతు కమలాకర్ కొమ్మెర రమేష్ చారి, మేడి శేఖర్, గోలి లావణ్య, గడ్డం స్వరూప, పెద్దమామల సంధ్య, చిట్యాల తిరుపతమ్మ, మట్టి నాగమణి, ఇటుకల శ్రీలత, వాసం రజిత, పాండవుల రాజేశ్వరి, పోతుగంటి స్వప్న, కట్టగోల భారతి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

*చిట్యాల, మార్చి 28 ప్రభాతవార్త ;*



మండలంలో ని నవాబుపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు బంజర్ల రవీందర్ కుమారుడు బంజర్ల ఉదయ్ కిరణ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట యూత్ అధ్యక్షుడు అల్లకొండ కుమార్, సీనియర్ నాయకు డు రాజిరెడ్డి, కావున అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్, స్థానిక నాయకులు సర్వ శరత్ కుమార్, కిరణ్, నాగరాజు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ అధికారుల దాడులు

### 14 వందల లీటర్ల పానకం ధ్వంసం

### ఏడుగురుపై కేసులు నమోదు

*చిట్యాల మార్చి 28 ప్రభాతవార్త:*



మండలంలోని పాశిగడ్డ, అందుకుతండ, లక్ష్మీ పురం తండలో గుడుంబా తయారీ స్థావారాలపై శుక్రవారం ఎక్సైజ్ పోలీసులు దాడులు చేశారు. 7 కేసులు నమోదు చేసి, 4 వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు భూపాలపల్లి ప్రొబేషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వి,రమ్య ,తెలిపారు.18 లీటర్ల నాటు సారాయి , 40 కేజీల చక్కర,5 కేజీల,పటిక స్వాధీనం చేసుకుని 1400 లీటర్ల చక్కర పానకంను ధ్వంసం చేసినట్లు తెలిపారు. భూపాలపల్లి పరిధిలో నాటు సారాయి నిర్మూలనకై ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా, డైరెక్టర్ అఫ్ ఎన్ఫోర్స్మెంట్ కమలాసన్ రెడ్డి, డిప్యూటీ కమీషనర్ అఫ్ వరంగల్,అంజన్ రావు, డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ ఎక్సైజ్, భూపాలపల్లి,వి , శ్రీనివాస్, ఆదేశాల మేరకు నాటు సారాయి తయారీ స్థావారాలపై దాడులు చేసినట్లు పేర్కొన్నారు. అనంతరం గ్రామస్తులతో నాటు సారాయితో అనర్థాలపై అవగాహనా కలిగించి, వాటిని తయారు చేసిన, అమ్మిన , రవాణా చేసిన, చట్ట రీత్యా కఠిన చర్యలు వుంటాయని తెలిపారు. ఈ దాడులలో డిటిఎఫ్, సీఐ రాజసమ్మయ్య, భూపాలపల్లి ఎస్సై ఎస్.కె రబ్బాని , ఎన్ఫోర్స్మెంట్ ఎస్సై శిరీష రెడ్డి, సిబ్బందిపాల్గొన్నారు.

## గాంధీనగర్ లో ఘనంగా పోచమ్మ తల్లికి మొక్కులు

*గణపురం మార్చి 28 ప్రభాతవార్త*



మండలంలో ని గాంధీనగర్ గ్రామం లో శుక్రవారం ఘనంగా పోచమ్మ తల్లి బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు సాంప్రదాయబద్ధంగా డప్పు చప్పుళ్లతో బోనం, దీపాధూప, నైవేద్యలతో, చీర సారేలను భక్తి శ్రద్ధలతో అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాధం మమతా సుధాకర్, భూపాలపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంపటి భువన సుందర్ యాదవల కుల పెద్దమనిషి పెంట చిరంజీవి, యాదవ సంఘం ఉపాధ్యక్షులు బీనవేన రాజు, యాదవ కుల సారె గొల్ల అప్పాల శ్రీనివాస్, యాదవ కుల మండల ఉపాధ్యక్షులు మాదం పవన్, గ్రామ పెద్దలు చంద్రగిరి శ్రీనివాస్, శ్రీ పెల్లి రవీందర్, రెపాక వెంకన్న, ఇన్నజాపెల్లి ప్రవీణ్, శ్యామల తిరుపతి రెడ్డి ,మామిడి రమేష్, జంగా రాములు, బినవేనా రామకృష్ణ, మాదం దినేష్, జంగా రవి, భరత్, పెంట రాజు, శరత్, బొచ్చు ప్రమోద్, తిరుపతి, పైడిపెల్లి సుమన్,పెంట సదయ్య,లు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలు వద్దు..... జీవితం ముద్దు

### డ్రగ్స్ పై విద్యార్థులకు అవగాహన కల్పించిన ఇంపాక్ట్ ట్రైనర్ పృథ్వీ

*భూపాలపల్లి రూరల్, మార్చి 28, ప్రభాతవార్త :*

మాదకద్రవ్యాలు వద్దు... జీవితం ముద్దు అంటూ డ్రగ్స్ పై విద్యార్థులకు ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్, తెలంగాణ యాంటీ నార్కోటిక్ సోల్జర్ పెద్ది పృథ్వీ అవగాహన కల్పించారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో విద్యార్థులకు మత్తు పదార్థాలు, సిగరెట్లు, మద్యం, జూదం, బెట్టింగ్ వ్యసనాలు వాటి పర్యవసనాలు వివరించడం జరిగింది. విద్యార్థులు డ్రగ్స్ బారిన ఎలా పడుతున్నారు, డ్రగ్స్ తీసుకున్నవారు ఎలాంటి అనారోగ్యాలకు గురవుతారు, వాటి నుండి ఎలా విముక్తి పొందాలి అనే అంశాలపై అనేక వీడియోల ద్వారా సమాచారం అందించడమే కాకుండా , అవసరమైతే టోల్ ఫ్రీ నెంబర్ 1908 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని, ఇచ్చిన వారి సమాచారం గోప్యంగా ఉంటుందని వివరించారు. అనంతరం విద్యార్థులతో డ్రగ్స్ జోలికి పోమని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిసిఎస్ కానిస్టేబుల్ అశోక్, ఇంపాక్ట్ కుటుంబ సభ్యుడు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించాలి

**-టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి**

*మహబూబాబాద్ రూరల్,మార్చి28,ప్రభాతవార్త:*

ప్రాథమిక పాఠశాలల్లో పూర్వప్రాథమిక విద్యను ప్రారంభించాలని టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం సంఘం కార్యాలయంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎ.మురళీకృష్ణ, షేక్ యాకుబ్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేయడానికై బడ్జెట్‌లో విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయించాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రాథమిక పాఠశాలల బలోపేతం కోసం ప్రత్యేక కేంద్రీకరణ జరుపాలన్నారు. పూర్వ ప్రాథమిక తరగతులు ప్రారంభించి ప్రతి తరగతికి



ఒక టీచర్ చొప్పున ఐదుగురు టీచర్లను, ఒక హెచ్.ఎం ఉండేలా చూడాలన్నారు. వేసవి సెలవుల్లో ఉపాధ్యాయుల బదిలీలు, పదొన్నతులు చేపట్టాలన్నారు. ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలలను ప్రభుత్వం నియంత్రించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 15నెలలు గడుస్తున్నా ఎన్నికల మానిఫెస్టోలో ఉపాద్యాయులకు ఇచ్చిన హామిలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. పెండింగ్ బిల్లులు, డిఏలను వెంటనే విడుదల చేయాలన్నారు. ఆరోగ్య సంరక్షణ పథకం అమలు చేయాలని, సిపిఎస్ రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఉపాద్యాయుల సమస్యల పరిష్కారానికై ఉద్యోగ జెఎసి ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి సామ మల్లారెడ్డి, షేక్ యాకుబ్, నామ వెంకటేశ్వర్లు, స్వప్న, నాగమల్లయ్య, భద్రునాయక్, వివేక్, మంజుల, జనార్ధనాచారి, హరినాయక్, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

# పశు వైద్యాధికారిని నియమించాలి

*మరిపెడ,మార్చి28,ప్రభాతవార్త:*




మండలంలోని చిల్లంచర్ల గ్రామంలో పశువైద్యాధికారిని నియమించాలని సిపిఎం మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని చిల్లంచర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో పశువైద్యశాలలో పశువైద్యాధికారి లేక సంవత్సరం కావోస్తుందని దీంతో గొర్రెల, మేకల, గేదెల కాపర్లు సరైన మందులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, సంబందిత శాఖ అధికారులు తక్షణమే స్పందించి పశువైద్యాధికారిని నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వెంకన్న, రాంబాబు, శ్రీను, సారంగం, ఉప్పలయ్య, ధనుంజయ్, లక్కి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్య పట్ల సిఎం కపట ప్రేమ

**-టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు బలాష్టి రమేష్**

*మహబూబాబాద్ రూరల్,మార్చి28,ప్రభాతవార్త:*



ప్రభుత్వ విద్యారంగం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి కపట ప్రేమను చూపిస్తున్నారని టిపిటిఎఫ్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు బలాష్టి రమేష్ అన్నారు. శుక్రవారం సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి నిధులు కేటాయించకుండా, పాఠశాలల సమస్య పరిష్కరించకుండా విద్యార్థుల సంఖ్య ఎలా పెరుగుతుందని ప్రశ్నించారు. రాష్ట్ర బడ్జెట్‌లో విద్యావ్యవస్థకు 15శాతం నిధులు కేటాయిస్తామని హామి ఇచ్చి అందులో సగం మాత్రమే కేటాయిస్తున్నారన్నారు. పెరిగిన నిత్యవసర ధరలకు అనుగుణంగా మంజూరు చేయాల్సిన డిఏ, పీఆర్సీలను మంజూరు చేయకుండా నెల జీతాలు ఇవ్వడమే గొప్ప అన్నట్లు వ్యవహరిస్తున్నారని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. విద్యారంగంపై మాట్లాడిన మాటల్లో చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రంలో కామన్ స్కూల్ విధానాన్ని అమలుచేసి ఉపాద్యాయుల, ఉద్యోగుల, ప్రజా ప్రతినిధుల పిల్లలందరిని ఒకే బడిలో చదివిస్తే ప్రభుత్వ పాఠశాలలు వాటంతట అవే బాగుపడుతాయన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్ చుంచు శ్రీశైలం, జిల్లా కార్యదర్శి రాచకొండ ఉపేందర్, విష్ణువర్ధన్, విద్యాసాగర్, లింగారెడ్డి, గోవర్ధన్, కార్తీక్, మోహన్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలలో పోషన్ మేళ

*మహబూబాబాద్ అగ్రికల్చర్,మార్చి28,ప్రభాతవార్త:*

ఇన్‌స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్‌మెంట్ ఐటిసి స్మార్ట్ ఆశీర్వాద్ ఇండియా కార్యక్రమంలో భాగంగా మహబూబాబాద్‌లోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ బాలికల పాఠశాలలో శుక్రవారం పోషన్‌మేళ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాద్యాయులు హెచ్.నర్సయ్య, ఉపాద్యాయబృందం, హెల్త్ ఎడ్యుకేటర్ రాజు, అశోక్‌లు పాల్గొని సమతూల్య ఆహారం యొక్క ప్రాధాన్యత, పరిశుభ్రత, ఆరోగ్య అలవాట్లు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అయోడిన్, ఐరన్ తీసుకోవడం వల్ల ఆరోగ్యాన్ని ఏ విధంగా కాపాడుకోవచ్చో వివరించారు. అనంతరం ఆహార పదార్థాలపై విద్యార్థులను ప్రశ్నలు అడిగి సరైన సమాదానం చెప్పిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ ప్రభాకర్, సభ్యులు జలగం కవిత, క్రాంతికుమార్, సరస్వతి, సునిత, మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు సేవ చేయడానికే రాజకీయాల్లోకి

**-బయ్యారం ఎంపీటీసీ-I బరిలో నేనున్నా**

**-నీలారపు సంపత్‌యాదవ్**

*బయ్యారం,మార్చి28,ప్రభాతవార్త:*



స్థానిక సంస్థల ఎన్నికలపై గ్రామ యువత ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలుస్తుంది. కష్టించి పనిచేస్తూ పలువురుకి ఆదర్శకంగా నిలువాలనే తపనతో రాజకీయాల్లోకి రావాలని అనుకుంటున్నానని, పార్టీ ఆదేశిస్తే పార్టీ తరుపున లేదంటే స్వతంత్ర్య ఎంపిడిసి అభ్యర్థిగా అయినా పోటీ చేయాలని ఉందని బయ్యారం మండలకేంద్రానికి చెందిన నీలారపు సంపత్ యాదవ్ శుక్రవారం మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి రాజకీయాల్లో ఎన్నికల్లో పోటీచేయాలంటే ప్రధానంగా డబ్బు అవసరమని, కొంతమంది డబ్బును నమ్ముకొని రాజకీయాలను శాసిస్తున్నారని దానికి చెక్ పెట్టాలనే తపనతో బయ్యారం ఎంపిటిసి-1లో పోటీకి దిగాలనుకుంటున్నానని తెలిపారు. సమాజానికి మంచి సేవ చేయాలనే దృక్పథంతో మీ ముందుకు వస్తున్నానని రాబోయే స్థానిక సంస్థల ఎంపిటిసి ఎన్నికల్లో ప్రజలు తనను ఆదరించాలని మండల అభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు ఏ పార్టీ అవకాశం కల్పిస్తుందోననే విషయం ఆసక్తిగా మారింది.

# పాస్టర్ ప్రవీణ్ మృతిపై బయ్యారం పాస్టర్ల నిరసన

*బయ్యారం,మార్చి28,ప్రభాతవార్త:*




ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతిపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తూ శుక్రవారం మండలకేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో క్రైస్తవ నాయకులు, పాస్టర్లు, మానవతావాదులంతా కలసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల పాస్టర్ నాయకులు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సాంఘిక దురాచారాలను ఖండిస్తూ అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టి అనాథ పిల్లలను ఆదుకుంటున్న పాస్టర్ ప్రవీణ్ ఏ తప్పు చేయకపోయినా రాజమండ్రిలో అనుమానాస్పదంగా మృతిచెందడం తమను తీవ్రంగా బాధించిందని దీనిని మానవతావాదులంతా ఖండించాలన్నారు. ఏపి ప్రభుత్వం దీనిపై సమగ్ర విచారణ చేపట్టి బాద్యులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు భూక్య పాండు, కార్యదర్శి జాటోతు హత్తిరాం, ట్రెజరర్ రవిబాబు, దేవదాస్, జీవ ప్రకాష్, డేవిడ్, యోహాన్, నోమేష్, నవీన్, జాన్‌పాల్, సోలోమెన్, ఆనంద్‌కుమార్, జీవన్, దానియేలు, మోషే, ప్రబాకర్, సత్యరాజ్, యోసేపు, క్రైస్తవ నాయకులు పాల్గొన్నారు.

# పంజాబ్ రైతులపై కేసులు ఎత్తివేయాలి

*మహబూబాబాద్ టౌన్,మార్చి28,ప్రభాతవార్త:*



పంజాబ్ రైతులపై పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని ఆయా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం సంయుక్త కిసాన్ మోర్చ ఎస్‌కెయం జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా స్థానిక వ్యవసాయ మార్కెట్ సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా కిసాన్‌మోర్చ జిల్లా కన్వీనర్ గుజ్జు దేవేందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏఐకెఎంఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు, ఏఐపికెయు రాష్ట్ర సహాయ కార్యదర్శి చిన్న చంద్రన్న, ఏఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షుడు సనప పొమ్మయ్య, ఎఐకెఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేక వీరన్నలు మాట్లాడుతూ కేంద్రం తీసుకొచ్చిన నల్ల చట్టాలను పార్లమెంట్‌లో రద్దు చేస్తామని చెప్పి రైతులకు ఇచ్చిన హామిలను ఇంతవరకు అమలు చేయలేదన్నారు. రైతంగాన్ని మరోసారి మోసం చేయడానికి నూతన వ్యవసాయ మార్కెట్ చట్టాన్ని తీసుకరావడమంటే కార్పోరేట్ శక్తులకు రైతుల శ్రమను దొచిపెట్టడమేనని వారు విమర్శించారు. ఉద్యమం సందర్భంగా రైతులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేసి ద్వంసం చేసిన ట్రాక్టర్‌లకు, టెంట్లకు నష్టపరిహారం చెల్లించాలని అదేవిధంగా పోలీసులుచేసిన లాఠీచార్జికి గాయపడ్డ రైతులకు నష్టపరిహారం చెల్లించి మెరుగైన వైద్యం అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బండారి ఐలయ్య, హెచ్.లింగన్న, భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, తాజ్‌పాషా, సాయిలు, బిక్షపతి, బాబు, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

*మహబూబాబాద్ టౌన్,మార్చి28,ప్రభాతవార్త:*

లంబాడ గోరు గోలి భాషను రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యుల్‌లో ప్రవేశపెట్టాలని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మాణం చేయడంతో శుక్రవారం మహబూబాబాద్ మున్సిపాలిటిలోని 17వ వార్డు రామన్నపేట కాలనీలో పట్టణ ఎస్టి సెల్ చైర్మన్ తేజావత్ శంకర్‌నాయక్, ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్‌ల ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రాల్లో 15కోట్లకు పైగా మాట్లాడుకునే గోర్ బోలి బాషను తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టగా ఏకగ్రీవంగా ఆమోదింపచేయడం హర్షణీయం అన్నారు. దీంతో గిరిజన జాతి సంస్కృతి పరంగా అభివృద్ధి చెందుంతుందని, దేశంలో మరో భాషకు రాజ్యాంగంలో స్థానం దక్కుతుందన్నారు. రాష్ట్రంలోని బిజెపి ఎంపిలు కేంద్రంతో సంప్రదింపులు జరిపి రాజ్యాంగంలో చేర్చేవిధంగా బాధ్యత తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బానోత్ ప్రసాద్‌నాయక్, మట్టయ్య, రామునాయక్, కిషన్‌నాయక్, చింటూ, మహిళలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

**తొర్రూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తిరుపతిరెడ్డి**



*తొర్రూరు,మార్చి 28,ప్రభాతవార్త,*

కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలోనే గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి జరుగుతాయని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి అన్నారు.పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నియోజవకర్గ ఇన్చార్జి ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని గోపాలగిరిగ్రామంలో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని,ఝాన్సీ రెడ్డిలు కృషజ చేస్తున్నారని అన్నారు.ప్రజా ప్రభుత్వంలో నిధులు కేటాయించి గ్రామాలను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కృషి చేస్తున్నాడని అన్నారు.పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డిల సహకారంతో మండలంలోని అన్ని గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు సుంచు సంతోష్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు అనుమాండ్ల నరేందర్ రెడ్డి, చర్లపాలెం, గోపాలగిరి గ్రామ పార్టీ అధ్యక్షులు నాగిరెడ్డి,చింతకుంట్ల లక్ష్మణ్, యనమల శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## బైండోవర్ ఉల్లంఘించిన వ్యక్తికి జైలు శిక్ష

*తొర్రూరు,మార్చి 28,ప్రభాతవార్త,*



గుడుంబా రవాణా తయారి కేసులో పట్టుబడి బైండోవర్ ఉల్లంఘించిన వ్యక్తికి జైలు శిక్ష విధించినట్లు ఎక్సైజ్ సిఐ రాజేశుని ప్రవీణ్ తెలిపారు.సిఐ తెలిపిన వివరాల ప్రకారం తొర్రూరు ఎక్సైజ్ పరిధిలోని పెద్దవంగర మండలంలోని ఎల్‌బి తండకు చెందిన జాటోత్ రాజు తండ్రి హరిసింగ్ గతంలో గుడుంబా తయారీ విక్రయాలు జరుపుతూ పట్టుపడగా వారిని ఎక్సైజ్ అధికారులు స్థానిక తహసిల్దార్ యదుట బైండోవర్ చేశారు.బైండోవర్ ఉల్లగించి అదే తరహాలో విక్రయాలు జరుపుతుండడంతో అతనిపై బ్రీచ్ కేసు నమోదు చేసి స్థానిక కోర్టులో శుక్రవారం హాజరుపరుచగా అతనికి జైలు శిక్ష విధిస్తు తీర్పునించారు.నిందితులను ఎక్సైజ్ ఎస్ఐ రవళీరెడ్డి,శంకర్ ఆధ్వర్యంలో ఖమ్మం జైలుకు తరలించినట్లు తెలిపారు.నాటుసార తయారీ చేసిన నల్లబెల్లం,సారాయి రవణా చేసిన,అమ్మడం,కోనడం చేసిన చట్ట విరుద్ధమని అన్నారు.కావున ప్రతిఒక్కరూ సహాకరించి గుడుంబా రహిత గ్రామాలుగా తీర్చిదిద్ధాలని కోరారు.

## అందాల పోటీలను నిర్వహించవద్దు

*తొర్రూరు,మార్చి 28,ప్రభాతవార్త,*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందాల పోటీలను నిర్వహించవద్దని పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులు తిరపతక్క ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం సంఘం ఆధ్వర్యంలో ఆర్‌డిఓ కార్యాలయంలో ఏఓ బాలకిషన్‌కు వినతి ప్రతం ఇచ్చి అనంతరం ఆమె మాట్లాడుతూ మే 5 నుండి 31 వరకు హైదరాబాద్‌లో 72వ ప్రపంచ సుందరి పోటీలు నిర్వహించడం ద్వార ఉద్యోగాలు వస్తాయని ముఖ్యమంత్రి చెప్పడం హస్యాస్పదంగా ఉందని విమర్శించారు.రాష్ట్రంలో ప్రజలకు మౌళిక వసతులు కల్పిచడంలో విఫలమైన రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళ భద్రత మహిలపై జరుగుతున్న హింసలను అదుపు చేయలేని ప్రభుత్వం మహిళలను అంగడీ సరుకుగా కొలతలు చేసి అర్ధనగ్న ప్రదర్శనలు చేయించడం ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించడమేనని అన్నారు.తెలంగాణ నాలుగు కోట్ల ప్రజలందరు ముక్తకంఠంతో ప్రపంచ సుందరీ పోటీలను నిర్వహించకుండా వ్యతిరేకించాలని ఆమె పిలుపునిచ్చారు. ఊడ్గుల ఐలమ్మ, సుశీల, భూపతి, లక్ష్మి, కమలమ్మ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## బ్యూటిషియన్ ట్రైనింగ్ కోర్స్ సర్టిఫికెట్ల ప్రధానం

*తొర్రూరు,మార్చి 28,ప్రభాతవార్త,*

ఎఫ్‌ఎమ్‌ఎమ్ సాంఘీక సేవా సంస్థ సహాకారంతో 45 రోజుల పాటు సాగిన బ్యూటిషయన్ ట్రైనింగ్ శిక్షణ పూర్తికావడంతో శుక్రవారం సంస్థ ఉపాధ్యక్షులు పినాకపాణి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమానికి సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ సుంకరనేని నాగవాణి సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ ముఖ్య అతిథితులుగా పాల్గొని బ్యూటిషియన్ కోర్స్ నేర్చుకున్న మహిళలందరికి సర్టిఫికేట్లను ప్రధానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలందరూ ఆర్థికంగా ఎదగాలి అంటే తమకంటు ఏధైన రంగంలో బ్యూటిషియన్ కోర్స్,టైలరింగ్ లాంటి కోర్స్‌లు నేర్చుకొని మనకుమనం ఆర్థికంగా ఎదిగి మహిళ సాధికారత దిశగా ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సంఘం కోఆర్డినేటర్ శ్రీకాంత్,నలంద హైస్కూల్ ప్రిన్సిపల్ రవిందర్,ట్రైనర్ ప్రీతి మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## మస్జిద్‌ఏఅక్స నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

*ఇనుగుర్తి ప్రభాతవార్త మార్చి 28*



మండల కేంద్రంలోని మస్జిద్ ఏఅక్స నూతన కమిటీని ముస్లిం సోదరులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది పాత కమిటీ కాలవ్యవధి ముగిసిపోవడంతో షబే ఖదర్ సందర్భంగా తరావీ నమాజ్ అనంతరం ఇనుగుర్తి గ్రామ ముస్లిం సోదరులు సదర్ సహాబ్ గా మహమ్మద్ నబీ, నాయిబ్ సదర్ గా మహమ్మద్ అమీర్, కార్యవర్గ సభ్యులుగా ఖలీల్, షేక్ యాకుబ్ పాషా, జలీల్, సలీం, మహబూబ్ పాషా, హకీమ్, యాకుబ్ పాషా, గౌరవ అధ్యక్షులుగా తాజుద్దీన్ ఖాన్, అమీర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది

## మండల కేంద్రంలో ముస్లీంలకు ఇఫ్తార్ విందు

*నెల్లికుదురు,మార్చి 28, ప్రభాతవార్త*



కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు సహోదర భావంతో మెలుగాలని పలువురు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఆకుతోట సతీష్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని మసీద్‌లో పవిత్ర పండుగ రంజాన్ ఉపవాసాలను పురస్కరించుకుని మండల కేంద్రం ముస్లీంకు తమవంతు కర్తవ్యంగా ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్,యూత్ కాంగ్రెస్ మండల అద్యక్షులు మద్ది రాజేష్,మండల వర్కింగ్ అద్యక్షులు మౌనేందర్,వెన్నం క్రాంతి,రావుల సతీష్, లింగమూర్తి, శ్రీకాంత్,వ ఙరళి,సాయి,నరేష్‌లతోపాటు ముస్లీంలు మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి రహిమాన్,అప్రోజ్,అస్టర్ అలీ,అబ్దుల్,షకిల్ పలువురు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మురళినాయక్‌కు మంత్రి పదవి కేటాయించాలి

*నెల్లికుదురు,మార్చి 28, ప్రభాతవార్త*



గిరిజన ముద్దుబిడ్డ మానుకోట శాశన సభ్యులు డా.మురళినాయక్‌కు తెలంగాణ శాశనసభలో మంత్రి పదవి కేటాయించి గిరిజనులకు సముచిత స్థానం కల్పించాలని ఎల్‌ఎచ్‌పిఎస్ మండల నాయకులు గుగులోతు బాలాజీ నాయక్ డిమాండ్ చేశారు.శుక్రవారం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో ఎల్‌ఎచ్‌పిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ...గత మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్యే డా.మురళినాయక్ కుటుంబం సేవలందిస్తుందన్నారు.గత ఎన్నికల్లో నియోజకవర్గంలో 50వేల మెజారిటీతో ప్రజల అశీస్సులతో కాంగ్రెస్ ఎగురవేసిన చరిత్ర ఎమ్మెల్యే డా.మురళినాయక్‌కే దక్కుతుందన్నారు.రాష్ట్రంలో గిరిజనులు ఎక్కువగా ఉన్న నియోజకవర్గం మానుకోట నియోజకవర్గం ఐనందున ఎమ్మెల్యేకు మంత్రి పదవి కేటాయిస్తే గిరిజనులను గౌరవించినట్లు అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్‌ఎచ్‌పిఎస్ మండల నాయకులు బొజ్యా నాయక్,ఏఎంసీ డైరెక్టర్ బాస్కర్‌నాయక్,ఎస్టీసెల్ మండల ఆద్యక్షులు శ్రీనివాస్‌నాయక్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## బస్టాండ్‌లో గంజాయి పట్టివేత

*తొర్రూరు,మార్చి 28,ప్రభాతవార్త,*



తొర్రూరు పట్టణ కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో 9.5 కేజీల ఎండు గంజాయిని పట్టుకున్నట్లు ఎస్సై ఉపేందర్ తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రాగణంలో అక్రమంగా గంజాయి తరలిస్తున్నారని నమ్మదగ్గ సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించగా ఒడిశా రాష్ట్రం నుండి మహారాష్ట్రకు వయా తొర్రూరు నుండి తరలిస్తున్న వికాస్ పీతంబార్,నరేష్ పాండురంగ లు మహారాష్ట్రకు చెందిన ఇద్దరు బ్యాగులలో గంజాయి తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు.వారిద్దరిని అదుపులోకి తీసుకొని గంజాయిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు తెలిపారు.

## సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర

**ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిళి శ్రీపాల్ రెడ్డి**

*నర్సింహులపే ప్రభాతవార్త*

:సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని వరంగల్ ఖమ్మంనల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిళి శ్రీపాల్ రెడ్డి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర దేవస్థానం నందు లోక్యాతండా ప్రధానోపాధ్యాయుడు పెరంబుదూరు శ్రీనివాసస్వామి ఉద్యోగ విరమణ సన్మాన సభకు పిఆర్టియు మండల శాఖ అధ్యక్షుడు ఎర్ర పూర్ణచందర్, ప్రధాన కార్యదర్శి కొండ సంజీవ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు.విద్యార్థుల మేధాశక్తిని పెంచే ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలని అన్నారు.ఉపాధ్యాయులందరూ మన్ననలు పొందే విధంగా పనిచేయాలని హితవు పలికారు.ఉపాధ్యాయుల సమస్యల కొరకు కృషి చేస్తానని అన్నారు.అంతకుముందు పిఆర్టియు మండల శాఖ ఆధ్వర్యంలో స్వాగతం పలికి మోటార్ సైకిళ్ళపై ర్యాలీ నిర్వహించి తోడ్కొనొచ్చారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రామ్మోహన్ రావు,పిఆర్టియు జిల్లా అధ్యక్షుడు సంక బద్రి నారాయణ,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,దుబ్బాక శ్రీధర్ రెడ్డి,దంతాలపల్లి మండల అధ్యక్షుడు చంద్రశేఖర్,బీరవెల్లి మహేందర్ రెడ్డి,కొండ్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,అనుమండ్ల వెంకట్ రెడ్డి,కొండ్రెడ్డి ఎల్లారెడ్డి,రఘు తదితరులు ఉన్నారు.



## గిరిజన హక్కుల సాధనకై ఉద్యమించాలి

*గూడూరు, మార్చి 28, ప్రభాతవార్త*

గిరిజన హక్కుల సాధనకై ప్రభుత్వంపై ఉద్యమించాల్సిన సమయం ఆసన్నవమైందని ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసునాయక్, జిల్లా అధ్యక్షుడు రమేష్‌నాయక్‌లు అన్నారు. గూడూరులో నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గిరిజనులందరి సహకారంతోనే కాంగ్రెస్‌పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని, ప్రభుత్వం ఏర్పడి యేడాదికాలం దాటినా గిరిజనులకు ఎస్టీ కార్పోరేషన్, ట్రైకార్‌ల ద్వారా ఆర్థిక సహాయం అందించే కార్యక్రమాలే చేపట్టలేదని ఆరోపించారు. గిరిజనాభివృద్ధి పేరుతో బడ్జెట్‌లో రూ.350 కోట్లు కేటాయించినట్లు చెపుతున్నా వాటిలో రూపాయి కూడా ఖర్చు చేయలేదన్నారు. లంబాడ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలెవరికీ కూడా మంత్రివర్గంలో చోటు కల్పించలేదని ఆరోపించారు. లంబాడీల మాతృభాష గోర్‌బోలిని గుర్తించి రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చాలన్నారు. కేంద్రం ప్రభుత్వం సమగ్ర కుల గణన చేపట్టి రాష్ట్రంలో 12శాతం, కేంద్రంలో 14 శాతం వరకు గిరిజనులకు రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేసారు. క్రీమిలేయర్‌ను పాటించి రిజర్వేషన్లను జిరో చేసే కుట్రను విరమించుకోవాలన్నారు. గిరిజన పంచాయతీలను రెవెన్యూ గ్రామాలుగా ప్రకటించి వాటి అభివృద్ధి కొరకు నిధులు కేటాయించాలన్నారు. ఏజెన్సీ చట్టాలను వందశాతం అమలు



చేయాలని, మైదాన ప్రాంతాల్లో కూడా ఐటిడిఎలు ఏర్పాటు చేయాలని, మహబూబాబాద్ జిల్లాలో గిరిజన మ్యూజియం ఏర్పాటు చేయాలని, ప్రతి నియోజకవర్గంలో లంబాడీ కమ్యూనిటీహాల్స్ నిర్మించాలని డిమాండ్ చేసారు. ఈ డిమాండ్లన్నింటి సాధన కోసం ఈనెల 29న చేపడుతున్న ఛలో మానుకోట కార్యక్రమంలో పెద్దెత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా సంబంధిత కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో లకావత్ రాంచందర్, కీర్యా, చందులాల్, వాల్యా, మంగ్యా, లాలూ, కొమ్మాలు, శ్రీను, విజయ్, చందు పాల్గొన్నారు.




## మద్రాస్ లో గిరిజన ఉపాధ్యాయుడికి సన్మానం



కొత్తగూడెం మార్చి 28 ప్రభాతవా గిరిజన ఉపాధ్యాయుడైన ముస్మి గ్రామానికి చెందిన ఈసం అమర్ నాథ్ కు విశ్వవిద్యాలయంలో శుక్రవారం మద్రాసు విశ్వవిద్యాలయంలో జరిగిన జాతీయ ఉగాది కవిసమ్మేళనంలో.. కవిత గానం మరియు ఉగాది పురస్కారం తో ఈసం అమర్ నాథ్ టీచర్ ను సన్మానం చేయడంతో కొత్తగూడ మండల ఉపాధ్యాయ సంఘాలు, ఆదివాసి సంఘాల నాయకులు ఆయనకు హర్షం వ్యక్తం చేశారు.

## గిరిజన చట్టాల అమలుపై నిర్లక్ష్యం

*గూడూరు, మార్చి 28, ప్రభాతవార్త*



ఏజెన్సీ మండలాల్లో గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేయడంలో అధికార యంత్రాంగం నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నదని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు తాటి సుధాకర్ అన్నారు. గూడూరులో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఏజెన్సీ మండలాల్లో 1/70 చట్టంకు విరుద్ధంగా గిరిజనేతరులు వ్యవహరిస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఎల్‌టిఆర్ కేసుల జడ్జిమెంట్లపై క్రిందిస్థాయి అధికారులు సరైన రీతిలో స్పందించడం లేదని, పంచనామాలు జరిపి గిరిజనేతరుల చేతుల్లో ఉన్న భూములను గిరిజనులకు తిరిగి ఇప్పించడంలో విఫలవమవుతున్నారన్నారు. దీంతో ఏజెన్సీలో ఉంటున్న గిరిజనేతరులు గిరిజన చట్టాలను తేలికగా తీసుకుంటున్నారన్నారు. అధికారులు వ్యవహరిస్తున్న తీరు ఏజెన్సీ ప్రాంతాల్లోని ఆదివాసీల హక్కులు, చట్టాలపై జరుగుతున్న దాడిగా బావించాల్సి వస్తున్నదన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ చొరవ చూపి జిల్లాలోని ఏజెన్సీ మండలాల్లో గిరిజన చట్టాలు పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు మంకిడి సురేష్, ప్రధాన కార్యదర్శి సిద్దబోయిన భాస్కర్, దారం సాంబరాజు, పూనెం జనార్థన్, లక్ష్మీనర్సు, రమేష్ పాల్గొన్నారు.

## డాక్టరేట్ పొందిన ఉపాధ్యాయుడికి సన్మానం

*గూడూరు, మార్చి 28, ప్రభాతవార్త*

ఇటీవల హర్యానా రాష్ట్రంలోని మ్యాజిక్ అండ్ ఆర్ట్ యూనివర్సిటీ వారి మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డు ఆధ్వర్యంలో డాక్టరేట్ పురస్కారం అందుకున్న మండలంలోని ఏపూరు గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త, ప్రభుత్వ ఉపాధ్యాయుడు వాంకుడోతు గోపినాథ్‌ను ఎల్‌హెచ్‌పిఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈమేరకు శుక్రవారం గూడూరులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గోపినాథ్‌ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. తన ఒక్కరు మారినా చాలు ఫౌండేషన్ ద్వారా భవిశ్యత్తులో గోపినాథ్ మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగించి మంచి గుర్తింపును పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ అజ్మీరా వెంకట్, జర్నలిస్టు బానోతు లక్ష్మణ్, వీరన్న, వివేకానంద, వెంకన్న, శ్రీనివాస్ పాల్గొన్నారు.



## సాగు ఖర్చును తగ్గించుకొని ఆదాయం పెంచుకోవాలి

*గూడూరు, మార్చి 28, ప్రభాతవార్త*



నూతన సాగు పద్దతులను అవలంబిస్తూ సాగు ఖర్చును తగ్గించుకొని ఆదాయాన్ని పెంచుకోవాలని మహబూబాబాద్ ఎడిఎ శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని ఊట్ల గ్రామంలో నిర్వహించిన క్షేత్ర దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. సేంద్రీయ పద్దతిలో పంటల సాగు చేపట్టాలన్నారు. రైతులు కేవలం వ్యవసాయ రంగం మీదనే ఆధారపడి ఉండకుండా తేనెటీగల పెంపకం, విప్పపువ్వులడ్డు తయారి, కోడి పిల్లల పెంపకం లాంటివి చేపట్టాలన్నారు. విత్తనాలు వెదజల్లడం ద్వారా వరిసాగు చేపట్టిన రైతులు గుగులోతు నెహ్రు, గుగులోతు లచ్చిరాంలు వ్యవసాయ సాగులో తమ అనుభవాలను తోటి రైతులతో పంచుకున్నారు. అంతకుముందు అధికారులు గ్రామంలో చేపట్టిన వరిసాగు క్షేత్రాలను పరిశీలించారు. రైతులందరు విత్తనాలను వెదజల్లే విధానంలో వరి సాగు చేస్తున్న ఊట్ల గ్రామం జిల్లాలో ఆదర్శ గ్రామంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్యాల కెవికె కోఆర్డినేటర్ మాలతి, సైంటిస్టు ఇ రాంబాబు, మండల వ్యవసాయాధికారి ఎండి అబ్దుల్‌మాలిక్ పాల్గొన్నారు.

## ఇఫ్తార్ ద్వారా మత సామరస్యం

*గూడూరు, మార్చి 28, ప్రభాతవార్త*

పవిత్ర రంజాన్ మాసంలో చేపడుతున్న ఇఫ్తార్ విం దులు మత సామ రస్యానికి ప్రతీకగా నిలుస్తాయని మాజీ ఎంపిపి నూ నావత్ రమేష్‌నాయక్ అన్నారు. రంజాన్ ఉపవాస దీక్షలు కొనసాగుతున్న క్రమ ంలో శుక్రవారం సాయంత్రం స్థానిక మజీద్‌లో ముస్లిం సోదరులు ఉపవాసదీక్ష విరమణ



సందర్భంగా వారి రమేష్‌నాయక్ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అందరు క్షేమంగా ఉండాలని ప్రార్థనలు చేసారు. అనంతరం ముస్లిం సోదరులు రమేష్‌నాయక్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపూరు రవీందర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసి ఎండి కాసిం, కాంగ్రెస్ నాయకులు ఎండి యాకుబ్‌పాషా, పెసరి శివ, కన్నబోయిన వెంకన్న, అయిలబోయిన సమ్మక్క, శివకృష్ణ, మల్లేష్, విజయ్, ముస్లిం పెద్దలు సలీం, ఖదీర్, సయ్యద్, అజాం తదితరులు పాల్గొన్నారు.

## పురుగులమందు తాగిన వ్యక్తి మృతి

*గూడూరు, మార్చి 28, ప్రభాతవార్త*

మండలంలోని కోబల్‌తండాలో పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బానోతు హుసేన్ (36) మృతి చెందినట్లు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి తెలిపారు. ఉపాధి నిమిత్తం హైదరాబాద్‌లో ఉంటున్న హుసేన్ తన భార్యతో జరిగిన గొడవ నేపథ్యంలో ఈనెల 24న కోబల్‌తండాకు చేరుకొని పురుగులమందు తాగాడని, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడని తెలిపారు. మృతుడి తండ్రి నరసింహ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## విద్యార్థులకు అసౌకర్యాలు లేకుండా చూసుకోవాలి

### జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్‌వత్సల్ టొప్పో



*గూడూరు, మార్చి 28, ప్రభాతవార్త*

ఈ వేసవి కాలంలో విద్యార్థులు ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా వసతిగృహాలు, గురుకులాల నిర్వాహకులు ఎప్పటికప్పుడు తగిన చర్యలు చేపట్టాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ (ఎల్‌బి) లెనిన్‌వత్సల్ టొప్పో ఆదేశించారు. మండలంలోని దామరవంచ గిరిజన గురుకుల విద్యాలయాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా వసతిగృహ పరిసరాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మెనూను పక్కాగా పాటించాలన్నారు. క్రమంతప్పకుండా విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. వార్షిక పరీక్షల్లో ప్రతి సబ్జెక్ట్‌లో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. రాత్రి సమయాల్లో విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా చూసుకోవాలన్నారు. పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలన్నారు. మౌలిక వసతులకు సంబంధించి ఏమైనా మైనర్ మరమ్మతులు ఉంటే చేయించుకోవాలని ప్రిన్సిపాల్ హేమంత్‌కు సూచించారు. అడిషనల్ కలెక్టర్ వెంట ఎంపిడిఓ వీరస్వామి, ఎంపిఓ సత్యనారాయణ పాల్గొన్నారు.

## నేడు పిఎసిఎస్ మహాజనసభ

*గూడూరు, మార్చి 28, ప్రభాతవార్త*

ఈనెల 29న గూడూరు పిఎసిఎస్ మహాజన సభ నిర్వహిస్తున్నట్లు చైర్మన్ చల్ల లింగారెడ్డి తెలిపారు. స్థానిక పిఎసిఎస్ కార్యాలయ ప్రాంగణంలో ఆరోజు ఉదయం 11 గంటలకు మహాజనసభ ప్రారంభమవుతుందని, పిఎసిఎస్ డైరెక్టర్లతో పాటు సంఘ సభ్యులుగా ఉన్న రైతులు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు. సంఘ ఆర్థిక లావాదేవీలు, కార్యకలాపాల గురించి ఈ మహాజన సభలో చర్చించడం జరుగుతుందన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణే లక్ష్యం

-ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి

-శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు

-కాటారం, మహాముత్తారంలో సన్నాహక సమావేశం..



కాటారం/మహాముత్తారం, ప్రభాతవార్త

ఏఐసిసి, టిపిసిసి పిలుపు మేరకు కాటారం, మహాముత్తారం మండలకేంద్రాలలో శుక్రవారం జై బాబు, జైభీమ్, జై సన్విధానన అభియాన్ కార్యక్రమానికి సంబంధించిన సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్, మంథని నియోజకవర్గ కో-ఆర్డినేటర్ జంగా రాఘవరెడ్డి, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగ పరిరక్షణే లక్ష్యంగా చేపట్టిన నినదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్‌ను మంథని నియోజకవర్గ వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో అమలు చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ప్రతి గ్రామంలో పాదయాత్రలు చేసేవిధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కలిసికట్టుగా ఉండి కార్యచరణలో భాగస్వామ్యం కావాలని అన్నారు. కాటారంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాపు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ఒన్న వంశవర్ధన్ రావు, డిసిసి ఉపాధ్యక్షుడు గద్దె సమ్మిరెడ్డి, యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీటూరి మహేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చీమల రాజు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గద్దల రమేష్, చింతకాని మాజీ ఎంపిటీసీ కొసరి భాస్కర్, పట్టణ అధ్యక్షుడు మంత్రి నరేష్, కుంభం రమేష్‌రెడ్డి, పసుల మొగిలితో పాటు కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా మహాముత్తారం మండలంలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పక్కల సడవలి, పీసీసీ సభ్యులు బెల్లంకొండ కిష్టయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాపు, రాష్ట్ర క్యాంపెనింగ్ జాయింట్ కన్వీనర్ ఇనుకొండ వెంకట్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గంట దేవేందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ లింగమళ్ల శారధ-దుర్గయ్య, మాజీ కో-ఆప్షన్ సభ్యులు నజీర్ ఖాన్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సుజాత, మాజీ పిఎసిఎస్ చైర్మన్ ముక్కెర రాజమల్లు గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ వంశీరాజ్, మాజీ సర్పంచులు లక్కిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ముక్కెర రాంనారాయణ గౌడ్, మాజీ ఎంపిటీసీ తాటి లచ్చయ్య గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు లింగమళ్ల రాజయ్య, జీసిసి డైరెక్టర్ రాంనేని వెంకట్రాజం, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు గడ్డం రాజబాబు గౌడ్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తాళ్లపల్లి సుధాకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్ లు వినయముతో జీవించాలి

### కౌన్సిలింగ్ లో సిఐ పులి రమేష్

ప్రభాత వార్త ఎల్కతుర్తి



మండలంలోని వివిధ గ్రామాలలో కేసులు ఉన్న రౌడీ షీటర్లకు శుక్రవారం రోజున సిఐ కార్యాలయంలో పులి రమేష్ ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ ఇచ్చి వారినీ ఉద్దేశించి మాట్లాడారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రౌడీ షీటర్లు గ్రామాలలో సమస్యలను తలెత్తకుండా ఉండాలని వినయం విధేయత మంచి నడవడి ప్రయనీ కులపట్ల గౌరవం వివేకం మంచి మనసుతో జీవించాలని అన్నారు గ్రామాలలో ఏదైనా సమస్యలను తలెత్తి తే క్రిమినల్ కేసుల తో పాటు పిడి యాక్ట్ నమోదు చేస్తామని ఈ సందర్భంగా వారిని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సీఐ పులి రమేష్ తో పాటు ఎస్సై ప్రవీణ్ కుమార్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నార్కోటిక్ పోలీస్ స్టేషన్ సందర్శించిన నార్కోటిక్ బ్యూరో ఎస్పీ రూపేష్

వరంగల్ క్రైమ్ , ప్రభాతవార్త



శుక్రవారం రూపేష్ ఐపీఎస్ పోలీస్ సూపరింటెండెంట్, నార్కోటిక్స్ బ్యూరో నార్కోటిక్స్ పోలీస్ స్టేషన్, వరంగల్ ను బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా సందర్శించడం జరిగినది. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది వివరాలు తెలుసుకోవడంతో పాటు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో గంజాయి అక్రమ రవాణా, వాడకాన్ని పూర్తిగా నిరోధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉక్కుపాదంతో చర్యలు తీసుకుంటున్నది. ఈ క్రమంలో నార్కోటిక్స్ బ్యూరో ఏర్పాటుచేయడం జరిగింది. ఈ సమావేశంలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టడానికి కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పని చేయాలని రూపేష్, ఐపీఎస్ దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రాన్ని మాదకద్రవ్యాల ముప్పు నుండి రక్షి ంచేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఇట్టి సమావేశం లో కే. సైదులు, డి ఎస్ పి బి. రవిందర్, ఇన్స్పెక్టర్ మరియు ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

## చర్లపల్లి పాఠశాలను సందర్శించిన ములుగు జిల్లా విద్యార్థులు

నడికూడ, మార్చి 28, ప్రభాతవార్త :

హనుమకొండ జిల్లా నడికుడ మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలను శుక్రవారం రోజున ములుగు జిల్లా వెంకటాపురం మండలం నారాయణపూర్ పిఎంశ్రీ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు ట్విన్నింగ్ స్కూల్లో భాగంగా శుక్రవారం రోజున సందర్శించారు. ఈ సందర్భంగా చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ ట్వినింగ్ స్కూల్స్ అంటే వివిధ సామాజిక ఆర్థిక నేపథ్యాల నుండి వచ్చిన పాఠశాలల మధ్య భాగస్వామ్యం. ఈ భాగస్వామ్యం ద్వారా పాఠశాలల మధ్య ఉత్తమ అభ్యాసాలు, వనరులను పంచుకునే వాతావరణాన్ని సృష్టించడం దీని లక్ష్యం అని అన్నారు. ములుగు జిల్లా నుంచి రావడం వారి ఉపాధ్యాయ బృందానికి మా పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల పక్షాన విద్యార్థిని విద్యార్థుల పక్షాన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అదేవిధంగా పాఠశాలకు సందర్శనకు వచ్చిన ప్రధానోపాధ్యాయులు టి. ఓదేలు మాట్లాడుతూ చర్లపల్లి ప్రాథమిక పాఠశాల చాలా బాగుందని, ఇక్కడ ప్రార్థన జరిగే విధానము చాలా బాగుందని, పాఠశాలలోని లైబ్రరీ, వంటగది, తరగతి గదులను, కిచెన్ గార్డెన్ , ఆట స్థలమును, సాంస్కృతిక కార్యక్రమాలను పరిశీలించడం జరిగిందని, ఇక్కడ జరిగే వినూత్న బోధనా పద్ధతులను, ప్రత్యక్ష పరోక్ష బోధనా పద్ధతులను ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుల ద్వారా తెలుసుకోవడం జరిగిందని అన్నారు. ఇక్కడ అన్ని వసతులు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఇక్కడ ఉన్నాయని తెలుసుకుని ట్వినింగ్ స్కూల్లో భాగంగా మా పాఠశాల విద్యార్థిని విద్యార్థులను ఇక్కడ తీసుకురావడం జరిగిందని అన్నారు. ఇక్కడి పాఠశాల వాతావరణం చూసి పిల్లలు చాలా సంతోషంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఎంతో విజ్ఞానాన్ని ఆనందాన్ని సంతోషాన్ని మా పిల్లలు పొందాలని కూడా అన్నారు. స్కూలు ప్రాంగణంలోని అంగన్వాడి సెంటర్ ను కూడా సందర్శించి చాలా బాగు ందన్నారు. అనంతరం ఇరు పాఠశాల పిల్లలు సంస్కృతి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయ అచ్చ సుదర్శన్ , ఉపాధ్యాయులు కంచరాజు కుమార్, పిఎంశ్రీ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు టి. ఓదేలు ఉపాధ్యాయులు బి. కమలాకర్ ద్యార్థులు పాల్గొన్నారు.

## సద్గుణాలను పెంపొందించడమే రంజాన్ ముఖ్య ఉద్దేశం

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో




సద్గునాలను పెంపొందించ డమే రంజాన్ మాస ముఖ్య ఉద్దేశమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పట్టణ ముస్లిం పెద్దలు, పోలీసు ముస్లిం ఉద్యోగులకు ఎస్పీ ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... క్రమశిక్షణ, దాతృత్వం కలయికే రంజాన్ మాసం అన్నారు. రంజాన్ మాసం అందరిలో సోదర భావం పెంపొందిస్తుందని, ఈ మాసంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని ఎస్పీ కిరణ్ ఖరే ఆకాంక్షి ంచారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ..మత సామరస్యానికి ప్రతీక రంజాన్ మాసం అని, సర్వ మతాల సారం ఒకటేనని, ఉపవాస దీక్షలు, ఆరాధన, ప్రార్థనలు మనుషుల్లో ప్రేమ సోదరా భావం, మానవత్వం పెంపొందిస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బోనాల కిషన్, భూపాలపల్లి, కాటారం డిఎస్పీలు సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి, డిటిఓ సందాని, జిల్లా పరిధిలోని సిఐలు, ఎస్సైలు, పట్టణ ముస్లిం పెద్దలు, పోలీసు ముస్లిం ఉద్యోగులు పాల్గొన్నారు.

## వివిధ కేసుల్లో పట్టుబడ్డ గంజాయి ద్వంసం

### -జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్

మహబూబాబాద్ బ్యూరో, మార్చి 28, ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా సీజ్‌చేయబడిన 1,28,29,400/- విలువైన 513కేజీల గంజాయిని శుక్రవారం హన్మకొండలోని ఉర్సుగుట్ట వద్ద ధ్వంసం చేసినట్లు మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్ తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం జిల్లా వ్యాప్తంగా పోలీసులు గత కొంతకాలంగా చేపట్టిన విస్తృత తనిఖీల్లో పట్టుబడి 9కేసులలో స్వాదీనం చేసుకున్న గంజాయిని జిల్లా మాదకద్రవ్యాల నిరోదక చట్టం నిబంధనల ప్రకారం హన్మకొండలోని కాకతీయ మెడిక్లీన్ ఉర్సుగుట్ట వద్ద డ్రగ్ డిస్పోజల్ కమిటీ సభ్యుల సమక్షంలో గంజాయిని ద్వంసం చేయడం జరిగిందన్నారు. జిల్లాలో మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలను నిరోదించేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. యువత డ్రగ్‌మాఫియా బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఎవరైనా మాదక ద్రవ్యాల సరఫరా, వినియోగం గురించి సమాచారం తెలిస్తే సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పిలు తిరుపతిరావు, గండ్రాతి మోహన్, డిసిఆర్‌బి సిఐ సత్యనారాయణ, గూడూరు సిఐ సూర్యప్రకాష్, మహబూబాబాద్ టౌన్ సిఐ దేవేందర్, మరిపెడ సిఐ రాజ్‌కుమార్ అధికారులు పాల్గొన్నారు.

## ఐఈఆర్‌సీని ఆకస్మికంగా సందర్శించిన సీనియర్ సివిల్ జడ్జి

జనగామ టౌన్, మార్చి 28 ప్రభాతవార్త :



జనగామలోని ప్రత్యేక అవసరాలుగల వనరుల కేంద్రం (ఐఈఆర్‌సీ)ను జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి. విక్రమ్ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈసందర్భంగా జాతీయ న్యాయ సేవాధికారి సంస్థ రూపొందించిన లీగల్ సర్వీసెస్ టు పర్సన్స్ విత్ మెంటల్ ఇల్‌నెస్ అండ పర్సన్స్ విత్ ఇంటలెక్చువల్ డిజేబులిటీస్ మోనో న్యాయ ఎల్ఎస్‌యుఎం స్కీం 2024పై అవగాహన కల్పించేందుకుగాను ఐఈఆర్‌సీని సందర్శించారు. ఈసందర్భంగా అక్కడి పరిస్థితులను చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడే ఉన్న ఎంఈవో జి. శంకర్‌రెడ్డిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అస్తవ్యస్తంగా ఉన్న కేంద్రాన్ని చూసి పూర్తికాని ఆ భవన పరిస్థితిని చూసి పై అధికారులకు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అక్కడ ఉండే పిల్లలు చాలా కష్టాలు పడుతున్నారని, బాత్రూం, వాటర్ సదుపాయాలు లేకపోతే ఎలా అని వారిని ప్రశినసంచారు. కార్యక్రమంలో అక్కడ పిల్లలతో మానసిక వికాం కొరకు చిన్నచిన్న వ్యాయామాలు చేయించారు. శారీరక వ్యాయామం చేయడం వలన మానసికంగా ఎదుగుతారని తెలిపారు. అనంతరం చిన్నారులకు బిస్కెట్స్‌ను పంపిణీచేశారు. రిటైర్డ్ ఎంఈవో వి. రాజేంద్ర, ఐఈఆర్‌పి శోభారాణి పాల్గొన్నారు.